

**పోస్ట్ ఆఫీసుల్లో మంచి పథకాలు**

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103



సంపుటి - 2 సంచిక -56 బుధవారం 30 ఏప్రిల్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


# సైన్యానికి పూర్తి స్వేచ్ఛ

**సైన్యం నిర్ణయం మేరకు ఆపరేషన్ నిర్వహణ**

**భారత సైన్యం శక్తి సామర్థ్యాలపై అపార నమ్మకం**

**ఉన్నతస్థాయి సమీక్షలో ప్రధాని మోడీ విస్పష్ట ప్రకటన**



న్యూఢిల్లీ,ఏప్రిల్29(జర్నలిస్ట్ వార్త): ఉగ్రవాదాన్ని అణిచివేసే విషయంలో సైనిక దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నట్టు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. ఆపరేషన్ నిర్వహణ, సమయం, తేదీ, టార్గెట్‌లను సైన్యమే నిర్ణయిస్తుందని, భారత దళాల సామర్థ్యంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని చెప్పారు. పహల్గాం దాడి అనంతర పరిణామాలు, భద్రత, సన్నద్ధతపై ప్రధానమంత్రి తన నివాసంలో మంగళవారం సాయంత్రం కీలక సమావేశం నిర్వహించారు. సుమారు గంటన్నర సేపు ఈ సమావేశం జరిగింది. పహల్‌గామ్‌లో ఉగ్రవాదులు దారుణ మారణహోమానికి పాల్పడి వారం రోజులు పూర్తయింది. ఈ ఘటనలో 26 మంది పర్యాటకులు మృత్యువాత పడ్డారు. ఈ దాడి తర్వాత కేంద్రం పాకిస్థాన్‌కు బుద్ధి వచ్చేలా పలు నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసంలో ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మోదీ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాద నిర్మూలనకు దృఢచిత్తంతో ఉన్నమని ప్రధాని తెలిపారు. ఉగ్రవాదాన్ని అణిచివేయడం జాతీయ సంకల్పం అని ఆయన అన్నారు. సాయుధ దళాల సామర్థ్యంపై పూర్తి విశ్వాసం ఉందని ఆయన తెలిపారు. మిగతాది 2లో...



# నేడు టెన్త్ ఫలితాలు

- **మధ్యాహ్నం ఒంటిగంటకు విడుదలచేయనున్న సిఎం రేవంత్‌రెడ్డి**
- **ఈసారిమార్కులతో పాటు గ్రేడింగ్ మెమోలపైజిపిఎ, మొత్తం మార్కులు ఉండవు**

హైదరాబాద్:ఏప్రిల్29(జర్నలిస్ట్ వార్త):రాష్ట్రంలో లక్షలా ది మంది విద్యార్థులు ఎప్పుడెప్పుడా అని ఉత్కంఠ తో ఎదురుచూస్తోన్న పదో తరగతి పరీక్షల ఫలితా ల విడుదలకు ముహూర్తం ఖరారైంది. ఈ ఫలితాలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి బుధవారం (ఏప్రిల్ 30) మధ్యాహ్నం ఒంటి గంటకు రవీంద్రభారతిలో విడుదల చేయనున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వ పరీక్షల విభాగం ఓ ప్రకటనలో వెల్లడించింది. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు రాష్ట్రవ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు జరిగిన పది పరీక్షలకు దాదాపు 5 లక్షల మందికి పైగా విద్యార్థు లు హాజరయ్యారు. జవాబు పత్రాల మూల్యాంక నం పూర్తి కావడం, మార్కుల మెమోలను ఎలా ఇ వ్వాలన్న అంశంపై పూర్తిస్థాయిలో స్పష్టత రావడంతో అధికారులు ఫలితాల విడుదలకు రంగం సిద్ధం చేశారు. విద్యార్థులు తమ ఫలితాలనుhttps://results.bse.telangana.org, https://results.bse.telangana.gov.in, https://bse.telangana.gov.in వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చు. మిగతాది 2లో...

# ప్రతిష్ఠాత్మకంగా మిస్ వరల్డ్ పోటీలు

**మిస్ వరల్డ్ పోటీలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష**

**మే 10న మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభం**

**అతిథులు, పోటీదారులకు అసౌకర్యం కలగకుండా చూడాలని సీఎం ఆదేశం**

**విమానాశ్రయం, హెూటళ్లు, చారిత్రక ప్రదేశాల్లో కట్టుదిట్టమైన భద్రతకు సూచన**



ఏప్రిల్29(జర్నలిస్ట్ వార్త): ప్రతిష్ఠాత్మక మిస్ వరల్డ్ - 2025 పోటీలకు హైదరాబాద్ నగరం ఆతిథ్యం ఇవ్వనున్న నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. పోటీల నిర్వహణకు సంబంధించి జరుగుతున్న సన్నాహక పనులను అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించారు.మే 10వ తేదీ నుంచి మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభం కానున్నాయని అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో, పోటీల్లో పాల్గొనేవారికి, హాజరయ్యే దేశ, విదేశీ అతిథులకు ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. మిగతాది 2లో...

# ఉగ్రదాడిపై చర్చిద్దాం

**ఉగ్రదాడి నేపథ్యంలో మోదీకి రాహుల్ గాంధీ లేఖ**

**పార్లమెంట్ ప్రత్యేక సమావేశం వెంటనే ఏర్పాటు చేయాలని కోరిన రాహుల్**

**దాడి బాధితులకు నివాళి, భవిష్యత్ చర్యలపై చర్చకు పిలుపు**



న్యూఢిల్లీ, ఏప్రిల్29(జర్నలిస్ట్ వార్త): ఉగ్రవాదంపై దేశం ఐక్యత చాటాలని లేఖలో విజ్ఞప్తి జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఇటీవల జరిగిన ఉగ్రదాడి ఘటన తీవ్ర కలకలం రేపిన నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీ కీలక నేతలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాశారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సంయుక్తంగా ఈ లేఖను పంపారు. పహల్గామ్ దాడి పరిణామాలపై చర్చించేందుకు వీలైనంత త్వరగా పార్లమెంట్ ఉభయ సభల మిగతాది 2లో...




# పెగాసస్ నివేదికను బహిర్గతం చేయబోం

**పెగాసస్ నివేదికపై సుప్రీం కీలక వ్యాఖ్య.. దేశ భద్రతే ముఖ్యమని వెల్లడి**

**నివేదికను వీధి చర్చల అంశంగా మార్చకూడదని ధర్మాసనం వ్యాఖ్య**

**వ్యక్తిగత గోప్యతా ఉల్లంఘన ఆందోళనలను పరిశీలించే అవకాశం ఉందని సూచన**

**జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ కోటీశ్వర్ సింగ్ ధర్మాసనం విచారణ**

2లో.

# కాళేశ్వరమే డిజాస్టర్

**కమీషన్ల కోసమే తుమ్మిడిహట్టి నుంచిమేడిగడ్డకు ప్రాజెక్టు స్థలం మార్పు**

**డిపిఆర్ఇవ్వకుండానే నిర్మాణాలు**

**అన్నారం,సుందిళ్లలోనూ లోపాలు**

**ఎన్‌డిఎస్‌ఎ నివేదికఅదే చెబుతోంది..**

**అయినా సిగ్గులేకుండామాపై విమర్శలా?**

**ఇంజినీర్లు చెప్పినావినలేదు**

**కెసిఆర్‌సహా అందరి పాత్రపై చర్చించి చర్యలు**

**మంత్రి ఉత్తమ్ పవర్‌పాయింట్ ప్రజంటేషన్**



2లో.

దేశ చరిత్రలోనే మానవ ని ర్మిత ప్రాజెక్టుల్లో ఎన్నడూ లేనంత ఘోరమైన మానవ ని ర్మిత వి పత్తును కాళేశ్వరం ప్రాజెక్టులో చూశామని నేషనల్ డ్యామ్ సే ఫ్టీ అథారిటీ (ఎన్‌డిఎస్‌ఏ) తన నివేదికలో పే ర్కొందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు.

# భూదాన్ పై హైకోర్టుకు ముగ్గురు ఐపిఎస్‌లు



హైదరాబాద్ ఏప్రిల్29(జర్నలిస్ట్ వార్త): భూదాన్ భూముల వ్యవహారంలో ముగ్గురు ఐపిఎస్‌లు హైకోర్టును ఆశ్రయించా రు. భూదాన్ వ్యవహారంలో సింగిల్ బెంచ్ తీర్పుపై హైకోర్టులో అప్పీల్‌కు వెళ్లారు. 27 మంది అధికారులకు చెం దిన భూములను నిషేధిత జాబితాలో పెట్టాలని సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చిన విషయం విదితమే. సింగిల్ బెంచ్ తీ ర్పుపై ఐపిఎస్‌లు మహేష్ భగవత్, స్వాతి లక్రా, సౌమ్య మిశ్రా అప్పీల్ దాఖలు చేశారు. కాగా రంగారెడ్డి జిల్లా మ హేశ్వరం మండలం నాగారంలోని సర్వే 182,194, 195లో భూదాన్ భూముల విషయంలో కొంత కాలంగా వివాదం నడు స్తున్న విషయం వితదితమే.. మిగతాది 2లో...

**కాళేశ్వరంపై నివేదికలు రాజకీయాల పేరిట**

# రైతుల గొంతు కోయొద్దు

పాత చింతకాయ పచ్చడిలా ఉత్తమ్ ప్రసంగం.

.సరిగ్గాప్రిపేర్ అయి రాలేదేమో

ఎన్‌డిఎకు జేబు సంస్థగాఎన్‌డిఎస్‌ఎ

పోలవరం కొట్టుకుపోయినా..ఇప్పటికీరిపోర్టు ఎందుకివ్వలేదు

బిఆర్‌ఎస్ నేత హరీశ్‌రావు




2లో.

అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక



# సైన్యానికి పూర్తి స్వేచ్ఛ

**(మొదటి పేజీ తరువాయి)**

తీవ్రవాదం అణిచివేయడంలో, అందుకు తగిన కార్యాచరణ రూపొందించుకోవడంలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని పేర్కొన్నారు. ఎప్పుడు, ఎలా స్పందించాలో నిర్ణయం తీసుకొనే స్వేచ్ఛ పూర్తిగా సైన్యానిదే అని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని అధ్యక్షతన ఈ సమావేశం దాదాపు గంటన్నరపాటు– కొనసాగింది. ఈ సమావేశంలో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, సిడిఎస్ జనరల్ అనిల్ చౌహాన్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ పాటు– వివిధ దళాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఉగ్రవాదాన్ని అణచివేయాలనేదే దేశ సంకల్పమని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ సహా త్రివిధ దళాల అధిపతులతో ఉన్నత స్థాయి సమావేశం సందర్భంగా ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం దేశంలో అంతర్గత భద్రత, సరిహద్దులో నెలకొన్న పరిస్థితులపై ప్రధాని మోదీ తన నివాసంలో కీలక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌ను ప్రస్తావించిన ప్రధాని మోదీ.. ఉగ్రవాదులు, వారిని పెంచి పోషిస్తున్న వారిని పాతాళంలో తొక్కేస్తామని స్పష్టం చేసినట్లు– తెలుస్తోంది. అంతేకాదు, వారి ఊహకందని రీతిలో చర్యలు ఉంటాయని చెప్పినట్లు సమాచారం. పహల్గాం ఉగ్రఘటనకు ప్రతీకార దాడులు తప్పవని ఊహాగానాలు వ్యక్తమవుతున్న వేళ ప్రధాని మోదీ మాటలు వీటికి మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. మరోవైపు భద్రతారంగ కేబినెట్ కమిటీ బుధవారం సమావేశం కానుంది. వారం రోజుల వ్యవధిలో భేటీ– కానుండటం రెండోసారి. అనంతరం మోదీ నేతృత్వంలో రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ– సమావేశం కానుందని సమాచారం. ఇందులో సీసీఎస్‌లోని ఐదుగురు సభ్యులతో పాటు– రవాణా, ఆరోగ్య, వ్యవసాయ, రైల్వే మంత్రులు ఉన్నారు. ఇలా కీలక భేటీ–లు జరిగే ఒకరోజు ముందే త్రివిధ దళాల అధిపతులతో ప్రధాని మోదీ సమావేశం ఏర్పాటు– చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇదిలా ఉంటే, 2016లో ఉరిలో ఉగ్రదాడి తర్వాత నియంత్రణ రేఖ వెంబడి భారత సైన్యం మెరుపుదాడులు చేసింది. అనంతరం 2019లో సీఆర్పీఎఫ్ బలగాలే లక్ష్యంగా పుల్వామాలో జరిగిన దాడి అనంతరం భారత సైన్యం సర్జికల్ స్ట్రయిక్స్ చేపట్టిన సంగతి తెలిసిందే.

# నేడు టెన్త్ ఫలితాలు

సబ్జెక్టుల వారీగా మార్కులు, గ్రేడింగ్

పదో తరగతిలో ఈసారి కొత్తగా సబ్జెక్టుల వారీగా మార్కులతో పాటు గ్రేడింగ్ కూడా ఇవ్వనున్నారు. ఈ విధనంగా మార్కుల మెమోలు జారీ కానున్నాయి. మార్కుల మెమోలపైనా సబ్జెక్టుల వారీగా రాత పరీక్షలు, ఇంటర్నల్ పరీక్షల మార్కులు, మొత్తం మార్కులు, గ్రేడ్ పొందుపరుస్తారు. అన్ని సబ్జెక్టులలో పొందిన మొత్తం మార్కులు కానీ, జిపిఎ గానీ మెమోలపై ముద్రించరు. చివరకు విద్యార్థి పాసయ్యారా..? ఫెయిల్ అయ్యారా%ో%? అనేది వివరంగా ముద్రిస్తారు. ఇంకా బోధనేతర కార్యక్రమాల(కో కరిక్యులర్ యాక్టివిటీస్)లో విద్యార్థులకు గ్రేడ్లు ఇస్తారు.

సిబిఎస్ఇ తరహాలో మెమోలు

ప్రస్తుతం సిబిఎస్ఇలో సబ్జెక్టులవారీగా మార్కులు, గ్రేడ్లను ముద్రిస్తున్నారు. సిబిఎస్ఇలో అన్ని సబ్జెక్టుల మార్కులు కూడి, మొత్తం ఎన్ని మార్కులో ఇవ్వడం లేదు. రాష్ట్రంలో కూడా అదేవిధానాన్ని అమలు చేయనున్నారు. వాల్యూ ఎడ్యుకేషన్ అండ్ లైఫ్ ఎడ్యుకేషన్, వర్క్ అండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఆర్ట్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్, ఫిజికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ అనే నాలుగు కో కరిక్యులర్ యాక్టివిటీస్‌కు సంబంధించిన గ్రేడ్లు కూడా ముద్రిస్తారు.

# పెగాసస్ నివేదికను బహిర్గతం చేయబోం

న్యూఢిల్లీ,ఏప్రిల్29(జర్నలిస్ట్ వార్త):
పెగాసస్ స్పైవేర్ వివాదంపై సాంకేతిక కమిటీ సమర్పించిన నివేదికను బహిర్గతం చేయలేమని సుప్రీంకోర్టు మంగళవారం స్పష్టం చేసింది. దేశ భద్రత, సార్వభౌమాధికారానికి సంబంధించిన సున్నితమైన అంశాలున్నందున ఈ నివేదికను బయటపెట్టలేమని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది.దేశ భద్రతకు సంబంధించిన నివేదికలోని అంశాలను బహిరంగ చర్చకు పెట్టడం సరికాదని ధర్మాసనం అభిప్రాయపడింది. "దేశ భద్రత, సార్వభౌమాధికారానికి సంబంధించిన ఏ నివేదికనూ మేం బహిర్గతం చేయబోం. అటువంటి నివేదికలను వీధి చర్చల పత్రంగా మార్చకూడదు" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. పెగాసస్ వ్యవహారంపై దాఖలైన




పిటిషన్ల విచారణ సందర్భంగా కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది.ఇదే సమయంలో వ్యక్తిగత గోప్యతా ఉల్లంఘనకు సంబంధించిన ఆందోళనలను పరిష్కరించే విషయాన్ని పరిశీలించవచ్చని ధర్మాసనం సూచనప్రాయంగా తెలిపింది. గోప్యతా హక్కుకు భంగం వాటిల్లిందని భావించే వ్యక్తుల నిర్దిష్ట కేసులను పరిశీలించే అవకాశం ఉందని సంకేతాలిచ్చింది. దేశ భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూనే, వ్యక్తిగత గోప్యతకు సంబంధించిన ఫిర్యాదులను వినేందుకు సుప్రీంకోర్టు సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. పెగాసస్ వ్యవహారంలో సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సాంకేతిక నిపుణుల కమిటీని గతంలో ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆ కమిటీ నివేదికను సమర్పించినప్పటికీ, దానిలోని అంశాలను గోప్యంగా ఉంచాలని సర్వోన్నత న్యాయస్థానం నిర్ణయించింది.

# ఉగ్రదాడిపై చర్చిద్దాం

**(మొదటి పేజీ తరువాయి)**

పత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని వారు తమ లేఖలో ప్రధానిని కోరారు.

ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారతదేశం యావత్తూ ఐక్యంగా నిలుస్తుందనే బలమైన సందేశాన్ని ప్రపంచానికి అందించాల్సిన అవసరం ఉందని రాహుల్, ఖర్గే తమ లేఖలో నొక్కి చెప్పారు. పహల్గామ్ ఉగ్రదాడిలో అసువులు బాసిన వారికి సభ నివాళులర్పించాలని, భవిష్యత్తులో ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన కట్టుదిట్టమైన భద్రతా చర్యలపై పార్లమెంట్ వేదికగా సమగ్రంగా చర్చించాలని వారు విజ్ఞప్తి చేశారు.మరోవైపు, పహల్గామ్ దాడి జరిగిన వెంటనే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశమై, ఈ ఘటనను తీవ్రంగా ఖండించింది. ఉగ్రవాదంపై పోరులో కేంద్ర ప్రభుత్వం తీసుకునే అన్ని చర్యలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ఆ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేసింది. అనంతరం జరిగిన అఖిలపక్ష సమావేశంలో కూడా రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే పాల్గొన్నారు. ప్రభుత్వానికి మద్దతు ప్రకటించడంతో పాటు, తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. అయితే, ఆ కీలక సమావేశానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరు కాకపోవడాన్ని మల్లికార్జున ఖర్గే అప్పట్లోనే తప్పుబట్టారు.ప్రధాని స్వయంగా హాజరై పరిస్థితిని వివరిస్తే బాగుండేదని ఖర్గే అభిప్రాయపడ్డారు. ఇప్పుడు మరోసారి పార్లమెంట్ సమావేశాల ఆవశ్యకతను గుర్తుచేస్తూ రాహుల్ గాంధీతో కలిసి ప్రధానికి లేఖ రాశారు. వీరితో పాటు ఇతర ప్రతిపక్ష నేతలు కూడా ఇదే తరహా డిమాండ్లు చేశారు. టీఎంసీ నేత సుదీప్ బందోపాధ్యాయ, ఆప్ నేత సంజయ్ సింగ్ ఈ దాడి ఘటన భద్రతా వైఫల్యాలను ఎత్తిచూపుతోందని, దీనిపై ప్రధాని వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజ్యసభ సభ్యులు కపిల్ సిబల్ సైతం ప్రధానికి లేఖ రాస్తూ, ఉగ్రవాదంపై దేశం ఐక్యంగా ఉందని చాటేందుకు పార్లమెంటులో ఏకగ్రీవ తీర్మానం చేయాలని, ఇందుకోసం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు.

# కాళేశ్వరమే డిజాస్టర్

## మంత్రి ఉత్తమ్ పవర్‌పాయింట్ ప్రజంటేషన్

హైదరాబాద్:ఏప్రిల్29(జర్నలిస్ట్ వార్త):
దేశ చరిత్రలోనే మానవ ని ర్మిత ప్రాజెక్టుల్లో ఎన్నడూ లేనంత ఘోరమైన మానవ ని ర్మిత వి పత్తును కాళేశ్వరం ప్రాజెక్టులో చూశామని నేషనల్ డ్యామ్ సే ఫ్టీ అథారిటీ (ఎన్‌డిఎస్‌ఎ) తన నివేదికలో పే ర్కొందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అడుగడుగునా ఘోర వైఫల్యాన్ని ఆనాటి బిఆర్‌ఎస్ ప్రభుత్వం మూటగట్టుకుందని వ్యా ఖ్యానించారు. అప్పటి బీఆర్‌ఎస్ సర్కార్ కమీషన్‌లకు కక్కుర్తిపడి కాళేశ్వరం ప్రాజెక్టును లో పాలమయంగా చేపట్టి రాష్ట్ర ఆ ర్థిక వ్యవస్థను ఘోరంగా దెబ్బతీసిందని, రైతులను దగా చేసిందని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎన్‌డిఎస్‌ఏ ఇ చ్చిన తుది నివేదికపై మంగళవారం మంత్రి ఉత్తమ్ రాష్ట్ర సచివాలయంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. తుది నివేదికలోని అన్ని అంశాలను ఆయన ఈ సందర్భంగా మీడియాకు వివరించారు. గత ప్రభుత్వ హయాంలోనే జరిగిన ప్రా జెక్టు డిజైన్,
నిర్మాణంలో లెక్కలేనన్ని లోపాలు ఉన్నాయని, అందువల్లే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందని నివేదిక స్పష్టం చేసిందని తెలిపారు. ఈ నివేదిక పేర్కొన్న అంశాలతో సిగ్గుతో తలదించుకోవాల్సింది పోయి ఎన్‌డిఎస్‌ఏ రిపోర్టునే కించపరుస్తారా? అంటూ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది బిఆర్‌ఎస్ నేతల మూర?త్వంగా ఆయన పేర్కొన్నారు. నివేదికలో పేర్కొన్న మేరకు ప్రాజెక్టు డిజైన్, నిర్మాణం లోపం, ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ లోపాలతో మేడిగడ్డ బ్యారేజ్ కూలిపోయిందని ఎన్‌డిఎస్‌ఏ స్పష్టం చేసిందని చెప్పారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే ప్రాజెక్టు చేపట్టడం, వారి హయాంలోనే కూలిపోవడం, అనంతరం ఎన్‌డిఎస్‌ఏ తొలి సందర్శన చేయడం, ఆ తర్వాత నివేదిక ఇవ్వడం జరిగిందని




తెలిపారు. ఇలా గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాన్ని ఒప్పుకోకుండా తమ ప్రభుత్వంపై నిందలు మోపతున్నారని ధ్వజమెత్తారు.
ఆనాటి ప్రభుత్వంలోని బాధ్యులందరిపైనా చర్యలు తప్పవు ఎన్‌డిఎస్‌ఏ తుది నివేదిక రెండు రోజుల కిందటే తమకు అందిందని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు యావత్తు అన్ని దశల్లో ఘోర తప్పిదాలు జరిగినట్లు నివేదిక తేల్చిందని అన్నారు. ఈ నివేదికను త్వరలో జరిగే మంత్రి వర్గ సమావేశంలో చర్చించి ఎటువంటి చర్యలు తీసుకోవాలనేది నిర్ణయిస్తామని తెలిపారు. ప్రాజెక్టులో జరిగిన అవినీతి, సాంకేతిక తప్పిదాలు, నిర్మాణ వైఫల్యాలు తదితర అంశాలకు ఎవరెవరు బాధ్యులు, ఆనాడు పనులు చేపట్టాలని ప్రభుత్వంలోని పెద్దలు గానీ, మంత్రులు గానీ ఎవరు ఆదేశించారనే వివరాలు తెలుసుకుని వారందరిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ ప్రాజెక్టు చేపట్టిన సమయంలో ముఖ్యమంత్రిగా, నీటిపారుదల శాఖ మంత్రిగా కెసిఆర్ ఉన్నారని ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ ఈ మొత్తం వ్యవహారంలో ఎవరెవరి పాత్ర ఉందనేది చర్చించిన తర్వాత చర్యలపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. కాగా మేడిగడ్డ ప్రాజెక్టును కొనసాగించాలా, లేక ప్రత్యామ్నాయం చూడాలా అనేది కూడా త్వరలో వెల్లడిస్తామని తెలిపారు.
మేడిగడ్డే కాకుండా అన్నారం, సుందిళ్ల పరిస్థితీ ఇంతే
మేడిగడ్డతోపాటు అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలోనూ ఇదే తరహా లోపాలు ఉన్నాయని ఈ నివేదిక స్పష్టం చేసిందని మంత్రి తెలిపారు. డీపీఆర్ తయారీకి తగిన సమయం ఇవ్వకుండా హడావుడి చేశారని, నాణ్యమైన, పటిష్టమైన డిపిఆర్ లేకుండా గత ప్రభుత్వం రాజీపడిందని నివేదిక స్పష్టం చేసిందన్నారు. ముందు నిర్మాణాన్ని ప్రారంభించి ఆ తర్వాత డిపిఆర్‌ను సిడబ్లుసికి సమర్పించినట్లు నివేదిక పేర్కొందని తెలిపారు. ఇది పూర్తిగా ప్రాజెక్టు నిర్మాణ లోపాన్ని ఎత్తి చూపుతోందని అన్నారు. డిపిఆర్‌లో అనుకున్న దానికి భిన్నంగా బ్యారేజీల నిర్మాణ సమయంలో అసాధారణమైన, గణనీయమైన మార్పులు జరిగాయని, నిర్మాణ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత అన్నారం,
సుందిళ్ల బ్యారేజీల స్థలాన్ని వరుసగా 2.2 కి.మీ., 5.4 కిలోమీటర్లు దిగువకు మార్చారని తెలిపారు. ఈ రెండు బ్యారేజీల కొత్త ప్రదేశాలు నది పరీవాహక మట్టానికి దిగువన ఉండటం చాలా అసాధారణమని, దీంతో అన్నారం బ్యారేజీకి ఎగువన భారీగా ఇసుక మేటలు వేశాయని నివేదికలో ఎన్‌ఎస్‌డిఏ పేర్కొన్నదని చెప్పారు. మూడు బ్యారేజీలలో షీట్ పైల్స్ స్థానంలో సీకెంట్ పైల్స్ వచ్చాయని సీబీఐపీ మార్గదర్శకాల ప్రకారం జియోటెక్నికల్ పరిశోధనల కోసం 85 బోర్ హోల్స్ అవసరం కాగా కేవలం 6 బోర్ హోల్స్ మాత్రమే తవ్వినట్లు ఎన్‌ఎస్‌డిఏ గుర్తించిందని వివరించారు. సిడిఓ పనిని చేయనివ్వకుండా అధికారంలో ఉన్నవాళ్లు నిరంతర జోక్యం చేసుకున్నట్లు నివేదిక వెల్లడించిందని మంత్రి పేర్కొన్నారు.

# ప్రతిష్ఠాత్మకంగా మిస్ వరల్డ్ పోటీలు

వారి బస, ప్రయాణం వంటి విషయాల్లో లోటుపాట్లు ఉండకూడదని స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయి కార్యక్రమం కావడంతో భద్రతాపరమైన అంశాలపై సీఎం ప్రత్యేకంగా దృష్టి సారించారు. ముఖ్యంగా విమానాశ్రయం, అతిథులు బస చేసే హోటళ్లు, వారు సందర్శించే అవకాశం ఉన్న చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. నగరానికి వచ్చే అతిథులు హైదరాబాద్‌లోని పర్యాటక ప్రదేశాలను సందర్శించేలా అనువైన ఏర్పాట్లు చేయాలని కూడా ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. పోటీల ప్రారంభానికి సమయం దగ్గరపడుతున్నందున, నగర సుందరీకరణకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్ ప్రతిష్ఠను ఇనుమడింపజేసేలా ఈ పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు సమష్టిగా కృషి చేయాలని ఆయన అధికారులకు సూచించారు.

# భూదాన్ పై హైకోర్టుకు ముగ్గురు ఐపిఎస్‌లు

ఈ భూముల్లో మునావర్ ఖాన్, ఖదీర్ ఉన్నిసా, సర్ఫానా, సుఖుర్ అక్రమంగా లే అవుట్ చేసి అమ్మకాలు జరిపారు. భూదాన్ భూముల వ్యవహారంపై ఇటీవల హైకోర్టు విచారణ జరిగింది. ఉన్నతాధికారులకు పాత్రపై విచారణ జరిపించాల ని హైకోర్టులో పిటీషన్ దాఖలైంది. 50 ఏళ్లకుపైగా సాగు చేసుకుంటున్న భూమిని కొందరు అధికారులు కబ్జా చే యాలని చూస్తున్నారని రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలానికి చెందిన బిర్ల మల్లేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.దీనిపై జస్టిస్ సివి భాస్కర్ రెడ్డి ఏప్రిల్ 24న విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు విన్న ధర్మాసనం ప్రాథమికంగా రికార్డులను పరిశీలిస్తే నాగారంలోని 181, 182, 194, 195 సర్వే నంబర్లలోని భూములు భూదాన్ బోర్డుకు చెందినవని తేలుతోందని స్పష్టం చేశారు. పిటిషన్‌లో ఉన్నత అధికారులపై తీవ్రమైన ఆరోపణలు చేసిన నేపథ్యంలో వారి ప్రయోజనాల కోసం అధికార దుర్వినియోగానికి అవకాశం ఉందని పేర్కొన్నారు. హైకోర్టు తన విచక్షణాధికారంతో సామాజిక ఆస్తి పరిరక్ష ణలో భాగంగా ఈ పిటిషన్‌పై విచారణ ముగిసేదాకా ఆ సర్వే నంబర్లలోని భూములను నిషేధిత జాబితాలో చేర్చాలని ఆదేశాలు జారీ చేశారు. తదుపరి ఉత్తర్వులు జారీ చేసేదాకా ఆ భూముల్లో ఎలాంటి మార్పులు, చేర్పులు చేయరాదని, అన్యాక్రాంతం చేయడానికి వీల్లేదని ప్రతివాదులను ఆదేశించారు. నవీన్‌మిట్టల్, మహేశ్ భగవత్, డాక్టర్ జ్ఞానముద్ర వంటి 26 మంది కీలక ప్రభుత్వ అధికారులకు నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో తాజాగా సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై ముగ్గురు ఐపీఎస్ అధికారులు హైకోర్టులో అప్పీలు చేశారు. ఇందులో ఐపిఎస్‌లు మహేష్ భగ వత్, స్వాతి లక్రా, సౌమ్య మిశ్రా కూడా ఉన్నారు. ఈ నేపథ్యంలోనే వీరు హైకోర్టు సింగల్ బెంచ్ ఆదేశాలపై డివిజన్ బెంచ్‌లో అప్పీల్‌కు వెళ్లారు.

# కాళేశ్వరంపై నివేదికలు రాజకీయాల పేరిట రైతుల గొంతు కోయొద్దు

## : బిఆర్ఎస్ నేత హరీశ్‌రావు

హైదరాబాద్:ఏప్రిల్29(జర్నలిస్ట్ వార్త):
కాళేశ్వరంపై ఎన్‌డిఎస్‌ఎ ఇచ్చిన నివేదిక మీద నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మా ట్లాడినవన్నీ అబద్ధాలే అని మాజీ మంత్రి, బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎ హరీష్‌రావు ఆరోపించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎన్‌డిఎస్‌ఎ రిపోర్టును అడ్డం పెట్టుకుని పాత చింతకాయ పచ్చడిలా రా జకీయ ప్రసంగాన్నే కొనసాగించారని విమర్శించారు. ఉత్తమ్ మాటల్లో కొత్త సంగతి లేదని అన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌సరిగ్గా ప్రిపేర్ అవ్వలేదేమో అంటూ ఎద్దేవా చేశారు. ఆయన ప్రె స్ మీట్ జర్నలిస్టులకు కూడా పరీక్ష పెట్టినట్టు ఉందని పేర్కొన్నా రు. డ్యామ్ సేఫ్టీ బిల్లు వచ్చినప్పుడు బిఆర్‌ఎస్ కూడా పార్లమెంట్‌లో మద్దతు ఇచ్చిందని ఆయన చెప్పారని, కానీ అప్పుడు ఆ బిల్లును కాంగ్రెస్ వ్యతిరేకించిందని చెప్పారు.ఆనాడు వ్యతిరేకించిన కాంగ్రెస్ నేతలు, ఇప్పుడు ఆ బిల్లును బైబిల్, ఖురాన్, భగవత్ గీత అని ప్రవచనాలు ఇస్తున్నారని విమర్శించారు. ఆనాడు రాంగ్ అయిన బిల్లు ఇప్పుడు కరెక్ట్ ఎలా అయ్యిందో ఉత్తమ్ చెప్పాలని అన్నారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం బిఆర్‌ఎస్ నేతలతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ, కాళేశ్వరంపై ఎన్‌డిఎస్‌ఎ నివేదికపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇచ్చిన పవర్‌పాయింట్ ప్రజంటేషన్‌పై స్పందించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎన్‌డిఎస్‌ఎ రిపోర్టులో అవినీతి జరిగినట్టు భ్రమ కల్పించే ప్రయత్నం చేశారన్నారు. కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేక ఎల్లెంకల పడ్డారని ఎద్దేవా చేశారు.
ఎన్‌డిఎస్‌ఎ కాళేశ్వరంపై ఒక్కో ఎన్నిక వచ్చినప్పుడు ఒక్కో రిపో ర్టు ఇస్తుందని హరీష్‌రావు మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రాథమిక నివేదిక, పార్లమెంట్ ఎన్నికలకు ముందు మధ్యంతర నివేదిక,ఇప్పుడు బిఆర్‌ఎస్ రజతోత్సవ సభకు ముం దు తుది నివేదిక ఇచ్చిందని ఆరోపించారు. ఇది ఎన్‌డిఎస్‌ఎ నివేదిక కాదు కాంగ్రెస్, బిజెపి పార్టీల రాజకీయ ప్రేరేపిత నివేదిక అని విమర్శించారు.
ఎన్‌డిఎ ప్రభుత్వానికి ఎన్‌డిఎస్‌ఎ జేబు సంస్థగా మారిందని ఆరోపించారు. మేడిగడ్డలో అవినీతి జరిగిందని ఎన్‌డిఎస్‌ఎ ఎక్కడా చెప్పలేదన్నారు. రాష్ట్రమంతటా బిఆర్‌ఎస్ రజతోత్సవ, కెసిఆర్ ప్రసంగంపై చర్చ జరుగుతోందనే అక్కసుతో ప్రజల దృష్టి మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ఎన్ని అడ్డంకులు కలిగించినా బిఆర్‌ఎస్ సభ సక్సెస్ అయిందని చెప్పారు. సభకు జనాలు రాకుండా అడ్డుకునే ప్రయత్నం చేశారని విమర్శించారు. ఊరు




వాడా తేడా లేకుండా, పల్లె పట్టణం తేడా లేకుండా అంతా కెసిఆర్ ప్రసంగంపైనే ఇంకా చర్చ కొనసాగుతోందని అన్నారు. బిఆర్‌ఎస్ రజతోత్సవ సభను డైవర్ట్ చేసేందుకు భారత్ సమ్మిట్‌తో రైతు మహోత్సవాలు చేసినా ఫలితం లేకపోయిందని విమర్శించారు. కెసిఆర్ గర్జనకు కాంగ్రెస్ కకావికలం అయ్యిందని పేర్కొన్నారు. కాళేశ్వరం, మేడిగడ్డ ఘటనలు జరిగిన రోజు తెలంగాణలో ఎన్నికల కోడ్ అమలులో ఉందన్నారు. కానీ ఎన్నికల్లో బిజెపికి లబ్ధి చేకూరేలా మేడిగడ్డ ఘటన జరిగిన వారం రోజుల్లోనే ఎన్‌డిఎస్‌ఎ రిపోర్టు ఇచ్చిందని ఆరోపించారు. పోలవరంలో డయాఫ్రాములు కొట్టుకుపోయాయని, కానీ నాలుగైదు సంవత్సరాలు అయినా ఎందుకు రిపోర్టు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఎన్‌డిఎ హయాంలో కట్టిన పోలవరం కుప్పకూలినా ఎందుకు అక్కడకు వెళ్లలేదని అడిగారు. అన్ని ప్రాజెక్టులకు రూల్ ఒకే విధంగా ఉండాలని అన్నారు.ఎన్‌డిఎస్‌ఎను కూడా ఇడి, సిబిఐ లాగా వాడుతున్నారుఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎన్‌డిఎస్‌ఎ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సంస్థగా చెబుతున్నారని, కానీ ఎన్‌డిఎస్‌ఎను కూడా ఎన్‌డిఎ ప్రభుత్వం ఇడి, సిబిఐ లాగా వాడుతున్నారని ఆరోపించారు. ఇది కాంగ్రెస్, బిజెపి పార్టీలు కుమ్మక్కై చేస్తున్న పని అని పేర్కొన్నారు. కాళేశ్వరం డిజాస్టర్ అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అంటున్నారని, కానీ ఎస్‌ఎల్‌బిసి కంటే పెద్ద డిజాస్టర్ ఏముంటుందని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సుంకిశాలతో పాటూ చాలా ప్రాజెక్టులు కొట్టుకుపోయాయని విమర్శించారు. తమ్మిడిహెట్టికి ఎందుకు అనుమతులు తేలేదని ప్రశ్నించారు. మహారాష్ట్ర, ఏపి, ఢిల్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండి కూడా తమ్మిడిహెట్టికి ఎందుకు అంతర్ రాష్ట్ర ఒప్పందం చేయలేదని అడిగారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కాదా..? అని ప్రశ్నించారు. కమిషన్ల కోసం, పర్సంటేజీల కోసం టెండర్లు పిలిచి, ఎక్కడో చేవెళ్ల కాడ తవ్వారని ఆరోపించారు. చేసిన తప్పును కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఆ తప్పును సరిచేసింది బిఆర్‌ఎస్ ప్రభుత్వం అని, మళ్లీ సిగ్గులేకుండా ఉత్తమ్ మాట్లాడుతున్నారంటూ ధ్వజమెత్తారు. బిఆర్‌ఎస్ పార్టీ అన్యాయంగా తమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు మార్చారు అన్నారని, 8 ఏళ్లలో ఎందుకు పర్మిషన్ తేలేదని అడిగారు. ఆనాడు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడ్నవిస్‌తో చర్చలు జరిపి కెసిఆర్ మాట్లాడారని, తాను వెళ్లి ముషారఫ్ అనే ఇరిగేషన్ మంత్రితో చర్చలు జరిపినట్లు పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి మహారాష్ట్రతో చర్చలు జరుపుతూనే ఉన్నామని తెలిపారు. తాము ప్రయత్నాలు చేసినా, కేంద్ర ప్రభుత్వం నీళ్లు లేవు అనడంతో తుమ్మడి హెట్టి నుంచి వేరే చోటుకు తప్పని పరిస్థితిలో మార్చామని వివరించారు. నీళ్లు ఉన్న చోట్ల మేడిగడ్డ వద్దకు మార్చామని చెప్పారు. ప్రత్యామ్నాయం కూడా తాము చేయలేదు అని, కేంద్ర ప్రభుత్వ సంస్థ వ్యాప్కోస్ మేడిగడ్డ వద్ద కట్టాలని చెబితే కట్టామని అన్నారు. 220 టీఎంసీల నీళ్లు తీసుకునే అనుమతి సిడబ్లుసి నుంచి సాధిం,ఆమని, ప్రాజెక్టు కాస్ట్ పెరిగింది అంటున్నారని, కానీ 16 నుంచి 141 టిఎంసీలకు సామర్థ్యం పెంచిందని, ఆయకట్టు రెండింతలైందని వివరించారు. నీళ్లు తెచ్చే సామర్థ్యం 2 టిఎంసీలకు పెంచామని చెప్పారు. సాగు, తాగు, పారిశ్రామిక అవసరాలు దృష్టిలో పెట్టుకొని మార్చామని అన్నారు. ఆర్ఇసి దగ్గర అప్పు తెచ్చినం అంటున్నారని, కానీ వాళ్ల లాగా 170 కోట్లు బ్రోకర్‌కు ఇచ్చి అప్పులు తేలేదని విమర్శించారు. బ్రోకర్‌కు పైసలు ఇచ్చి,హెచ్‌సియు భూములు కుదువ పెట్టి పది వేల కోట్లు తెచ్చారని ఆరోపించారు. తాము తప్పు చేస్తే తమకు కేంద్ర ప్రభుత్వం ఎలా అప్పు ఇచ్చిందని అడిగారు.

జర్నలిస్ట్ వార్త
బుధవారం 30 ఏప్రిల్ 2025

# గ్యాస్ సిలిండర్ మారుస్తుండగా అగ్నిప్రమాదం

## -ఒకే కుటుంబంలో ఇద్దరు మృతి.

## -నలుగురి పరిస్థితి విషమం.- హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలింపు.









**తల్లాడ/ఏప్రిల్29(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం పాత మెట్టుపల్లి గ్రామంలో మండల పరిధిలో మిట్టపల్లి గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గ్యాస్ లీకై ఇంట్లో మంటలు సెలరేగడంతో లోపల ఉన్న ఆరుగురిలో బాలుడు వృద్ధురాలు మృతి చెందగా మరో నలుగురికి తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషాద ఘటన తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. మృతులలో ఒక బాలుడు వృద్ధురాలు ఉన్నారు. గాయపడ్డ వారిలో ఒక పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. మిట్టపల్లి గ్రామంలో గుత్తికొండ వినోద్. (28 సం) అనే వ్యక్తి చెల్లెల కుమార్తెలు ప్రిన్సి (9సం) లింసీ (5సం) ఇద్దరూ సెలవులు కావడంతో మిట్టుపల్లి గ్రామంలోని మేనమామ ఇంటికి వచ్చారు. అలాగే గుచ్చుకుంట వినోద్ తల్లి సుశీల (70 సం), పెద్ద కుమారుడు తరుణ్ (8సం), వరుణ్ (8 సం). ఇద్దరు కవల పిల్లలు వేసవి సెలవులు కావడంతో అందరూ ఇంట్లోనే ఉన్నారు. సాయంత్రం 8 గంటల సమయంలో గ్యాస్ అయిపోయిందని గమనించిన గుత్తికొండ వినోద్. మరొక గ్యాస్ సిలిండర్ ను దిగిస్తున్న సమయంలో ఒక్కసారిగా గ్యాస్ లీకై మంటలు వ్యాపించడంతో ఇంట్లోనే ఉన్న దుస్తులకు మంటలు అంటుకోవడంతో దట్టమైన పొగలు హ్యాపించాయి.

మంటల్లో చిక్కుకున్న వినోద్, సుశీల, తరుణ్, వరుణ్, ప్రిన్సి, లింసీ. కి తీవ్ర గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం 108 లో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిగా గుత్తికొండ వినోద్ చిన్న కుమారుడు తరుణ్ పరిస్థితి విషమించడంతో వైద్యుల సలహా మేరకు 108 వాహనం ద్వారా హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బాలుడు తరుణ్ 8 సం. మృతి చెందాడు. గాయపడ్డ వారిలో తల్లి సుశీల 70సం. కూడా ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. చెల్లెలు కుమార్తె లింసీ పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్టు తెలుస్తుంది. ఘటన జరిగినప్పుడు పిల్లలు స్నానం చేసి అప్పుడే ఇంట్లోకి వచ్చారని ఇంతలోనే ఇలా గ్యాస్ అయిపోవడంతో మరో గ్యాస్ సిలిండర్ బిగిస్తున్న సమయంలో మంటలు సెలరేగి ఇలా జరిగిందని స్థానికులు తెలిపారు. ఈ సమయంలో వినోద్ భార్య రేవతి సరుకులు కొనడానికి దుకాణానికి వెళ్లడంతో ప్రమాదం నుంచి ముప్పు తప్పిందని. ఈ ఘటనతో మిట్టపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# ఘనంగాతెలంగాణ జన సమితి పార్టీ ఏడవ ఆవిర్భవ దినోత్సవం

## -జెండా ఎగరవేసిన తెలంగాణ జన సమితి పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గం ఇన్చార్జ్ఎలిశాల రాజేష్



**వర్ధన్నపేట/ఏప్రిల్29(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ జన సమితి పార్టీ ఏడవ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారంఇల్లంద గ్రామంలో తెలంగాణ జన సమితి పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గం ఇంచార్జ్ ఎలిశాల రాజేష్ ఇంటి ఆవరణలో జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఎలిశాల రాజేష్ మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల నుండి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ తెలంగాణ ఉద్యమ సమయంలో నీళ్లు నిధులు నియామకాలపై తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సబ్బండ వర్గాలను ఏకం చేసి ఎన్నో పోరాటాలకు పిలుపునిచ్చి రాష్ట్రాన్ని సాధించినం సబ్బండ వర్గాల ఆశయ సాధన కోసం పుట్టిన పార్టీ తెలంగాణ జన సమితి పార్టీ ప్రొఫెసర్ కోదండరాం సార్ ఆశయాలతో ముందుకు వెళతామని ప్రజల పక్షాన ఎప్పటికీ పోరాటం చేస్తూ వారి వెంట ఉంటామని తెలియజేస్తూ ఏడవ ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి పార్టీ వర్ధన్నపేట మండల నాయకులు పెద్దూరు నాగరాజు పరకాలఅజయ్ కుమార్ పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను అండగా ఉంటా

## - నియోజక వర్గ ఇంచార్జీ ఝాన్సీ రెడ్డి



**రాయపర్తి/ఏప్రిల్29(జర్నలిస్ట్ వార్త):**మృతుల కుటుంబాలకు అండగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజక వర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని సూర్య తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశ్యా నాయక్, పన్యా నాయక్ తండా కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కోక్య నాయక్ అనారోగ్యంతో మరణించగా వారి పార్థీవ దేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి మృతుల కుటుంబాలను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు జాటోత్ హమ్య నాయక్,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,వర్ధన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండా కృష్ణరెడ్డి,మాచర్ల ప్రభాకర్,రెంటాల గోవర్ధన్ రెడ్డి,నంగునూరి అశోక్, ఉల్లెంగుల నర్సయ్య,మునావత్ మంజ్యా నాయక్,రామా నాయక్,వనజ రాణి తదితరులు పాల్గొన్నారు.

# రెండు కార్లు ఎదురెదురుగా ఢీ

## ఒకరు మృతి..పలువురికి గాయాలు

భద్రాచలం,ఏప్రిల్29(జర్నలిస్ట్ వార్త):ండు కార్లు ఎదురెదురుగా అతి వేగంతో ఢీకొన్న ప్రమాదంలో ఆరుగురికి గాయాలు కాగా వారిలో ఒకరు మృతి చెందారు. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండలంలో మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..దక్షిణ కొరియా నుండి ఇండియా పర్యటనలో భాగంగా భద్రాచలం పరిసర ప్రాంతాలు సందర్శించేందుకు ముగ్గురు వ్యక్తులు ఒక గైడును వెంట బెట్టు-కొని కారులో భద్రాచలంనకు బయలుదేరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆళ్లపల్లి మండలానికి చెందిన వానపాకుల సాంబశివరావు హైదరాబాద్‌లో డ్రైవర్‌గా పనిచేస్తూ, నాలుగు రోజుల క్రితం బూర్గంపాడు మండలం, వేలేరులోని తమ బంధువుల ఇంట శుభకార్యానికి వచ్చాడు. అనంతరం తన భార్య శ్రీలత, మరదలు సంధ్య లతో కలిసి కారులో హైదరాబాద్ బయలుదేరాడు. అదే సమయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా సరిహద్దు గ్రామమైన వినోభానగర్ సమీపంలో రెండు కార్లు అతివేగంతో ఎదురెదురుగా బలంగా ఢీకొన్నాయి. దీంతో రెండు కార్లు నుజ్జునుజ్జు అయ్యాయి. రెండు కార్లలో ప్రయాణిస్తున్న ఏడుగురికి గాయాలయ్యాయి. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీస్‌లు అందించిన సమాచారం మేరకు 108 వాహనాలు సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడి నుండి గాయపడిన దక్షిణ కొరియా వాసులు ఖమ్మంలోని సురక్ష హాస్పిటల్‌లో తక్షణ వైద్యం పొందుతుండగా, తీవ్రంగా గాయపడిన వానపాకుల సాంబశివరావు కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

------

# ఎక్స్‌ప్లోజివ్ కంపెనీలో పేలుడు

## ముగ్గురు కార్మికుల దుర్మరణం



యాదాద్రి భువనగిరి,ఏప్రిల్29(జర్నలిస్ట్ వార్త):జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. మోటకొండూరు మండలం కాటేపల్లి వద్ద ఉన్న ఎక్స్‌ప్లోజివ్ కంపెనీలో పేలుడు సంభవించింది.పేలుడు ధాటికి భవనం కుప్పకూలి పోయింది. గాయపడిన వారిని వెంటనే ఆస్పత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనస్థలానికి చేరుకొని అక్కడకు చేరుకొని పరిశీలిస్తున్నారు. ఈ ఘటనలో ముగ్గురు మృతిచెందారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. మోటకొండూరు మండలంలోని ప్రీమియర్ ఎక్స్ ఎ÷–లోజివ్ కంపెనీలో పేలుడు సంభవించింది. పేలుడు ఘటనతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. పేలుడు ధాటికి భవనం కుప్పకూలిపోయింది. ప్రమాద సమయంలో ఫ్యాక్టరీలో పనిచేస్తున్న నలుగురు కార్మికులు గాయపడ్డారు. మరో ముగ్గురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఒకరు.. ఘటనా స్థలంలో ఇద్దరు మృతి చెందారు. ప్రమాద సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. శిథిలాల కింద ఇద్దరి మృతదేహాలు ఉన్నట్టు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. జేసీబీ సహాయంతో శిథిలాల్లో చిక్కుకున్న వారికోసం గాలింపు చేపట్టారు. కార్మికుల మృతితో గ్రామస్తులు కంపెనీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కంపెనీ లోపలికి చొచ్చుకెళ్లేందుకు యత్నించారు. పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో పోలీసులతో గ్రామస్తుల వాగ్వాదానికి దిగారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకున్నాయి.

# రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

## -కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ

## - జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్ -యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బిర్రు రాజు




**వర్ధన్నపేట/ఏప్రిల్29(జర్నలిస్ట్ వార్త):** రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బిర్రు రాజు అన్నారు. మంగళవారం వర్ధన్నపేట మండలంలోని నల్లబెల్లి గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు తుళ్ళ రవి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు, మల్లెపాక సమ్మయ్య, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం, పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ మాట్లాడుతూ

రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బిజెపి ప్రభుత్వం అవమానించిందని, రాజ్యాంగ పరిరక్షనే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. మన రాజ్యాంగాన్ని మనం రక్షించుకోవాలని పోరాటం చేయాల్సిన పరిస్థితి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొని వచ్చిందని అన్నారు. ప్రతి గ్రామానికి, ప్రతి వీధికి, ప్రతి ఇంటికి వెళ్లి రాజ్యాంగాన్ని జరుగుతున్న ప్రమాదాన్ని వివరించాలన్నారు పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరడమే జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. అనంతరం యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బిర్రు రాజు మాట్లాడుతూ కుల మతాలను రెచ్చగొడుతూ బిజెపి ప్రభుత్వం పబ్బం గడుపుతుందని అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై మరియు భారత రాజ్యాంగం పై బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని నల్లబెల్లి గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటికాయల దిలీప్ ఇల్లంద మార్కెట్ డైరెక్టర్ మల్యాల దేవేందర్ సీనియర్ నాయకులు బిర్రు చంద్రయ్య జక్కి గోపాల్ బిర్రు భాస్కర్ వెంకన్న శ్రీపాది శీను మహమ్మద్ జాఫర్ సంపత్ రెడ్డి గిరగోని యాదగిరి గుండేటి శివాజీ బిర్రు సురేష్ బిర్రు రమేష్ పరశరాములు బిర్రు అరుణ్ ఆరెల్లి నాగరాజు నూనె హరీష్ పురుగుజ వినీత్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# కోవర్ట్ రాజకీయాలు చేస్తే వదిలిపెట్టేది లేదు

## - కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్




**రాయపర్తి/ఏప్రిల్29(జర్నలిస్ట్ వార్త):**కాంగ్రెస్ పార్టీ లో ఉంటూ పార్టీకి వ్యతిరేకంగా కోవర్ట్ రాజకీయాలు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ లో ఉంటూ బి ఆర్ ఎస్ పార్టీకి కొవర్ట్ గా మారిన తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తిరుపతి రెడ్డి చిల్లర రాజకీయాలు మానుకోవాలని సూచించారు.తిరుపతి రెడ్డి ఈ స్థాయి లోకి వచ్చాడంటే అది కాంగ్రెస్ పార్టీ,ఇంచార్జీ ఝాన్సీ రెడ్డి పెట్టిన భిక్ష అని గుర్తు చేశారు అమెరికాలో ఉన్నత స్థాయిలో ఉన్న ఝాన్సీ రెడ్డి తన అత్తగారి ఊరైన చర్లపాలెం తో పాటు పాలకుర్తి నియోజకవర్గ ప్రజలందరికీ అందుబాటులో ఉండి సేవ చేయాలనే లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చారనీ, అలాంటి వారిపై బి ఆర్ ఎస్ నాయకులు దయాకర్ రావు తన అనుచరులతో కలిసి నీచ రాజకీయాలు చేస్తున్నారని అన్నారు.తాను పుట్టిన చర్లపాలెంలో ఎవ్వరికీ తెలియని తిరుపతిరెడ్డిని కన్నతల్లి వలె ఝాన్సీ రెడ్డి ఆదరించి అక్కున చేర్చుకొని అనతి కాలంలోనే తొర్రూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు అప్పగించి పాలకుర్తి ప్రజలందరికీ పరిచయం చేసిన సంగతి మరిచిపోయావా అని గుర్తు చేశారు అలాంటి ఝాన్సీ రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడడం సరికాదనీ అన్నారు.ప్రజాసేవే పరమావధిగా అహర్నిశలు పాలకుర్తి ప్రజల బాగోగుల కోసం నిద్రాహారాలు మానుకుని పనిచేస్తున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి లపై తప్పుడు విమర్శలు చేస్తే కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని అన్నారు. దయాకర్ రావు ఓటమితో పూట గడవడం లేదని ఝాన్సీ రెడ్డి దగ్గర పీఏగా చేరిన మహేష్ కోవర్ట్ గా మారి పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడడంతో అతన్ని ఝాన్సీ రెడ్డి పనిలో నుంచి తీసివేసిందన్నారు దీంతో మహేష్ ఝాన్సీ రెడ్డి పై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు ఇప్పటికైనా నీ వక్రబుద్ధి మార్చుకోకుంటే కాంగ్రెస్ సైనికులు నీకు తగిన గుణపాఠం చెబుతారన్నారు ఈ సమావేశంలో లో మండల సీనియర్ నాయకులు మచ్చ నిలయ్య,మండల ఉపాధక్షుడు వల్లపు కుమారస్వామి,మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అఫ్రోజ్,మాజీ మండల యూత్ అధ్యక్షులు ఎండీ మహామ్ముద్,రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్,తీగల సాయిలు,కాందికట్ల యాకయ్య,బన్నా నాయక్,నరసింహుల రా%శీ%మూర్తి,దేదావత్ రామ నాయక్,ఉబ్బని నవీన్,ఎల్లయ్య, కృష్ణాయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని

## దామరచర్ల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉద్యోగులు

### -డాక్టర్ లు లేక కాలిగా ఉన్న ఆసుపత్రి -పట్టించుకోని సంబంధిత వైద్య అధికారులు

**దామరచర్ల/ఏప్రిల్28(జర్నలిస్ట్ వార్త):**
దామరచర్ల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉద్యోగులు సమయపాలన పాటించడంలేదని ఆసుపత్రి కి వస్తున్నా పెషేనట్లు చెపుతున్నారు.
ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని సిబ్బంది,డాక్టర్ అలసత్వం చూపిస్తున్నారు. మంగళవారం ఉదయం 9 గంటలు అయినా విధులకు హాజరు కాలేదు అత్యవసరం వచ్చిన పేషంట్లని చూడడానికి నైట్ డాక్టర్ ఉండాలి కనీసం మెడిసిన్ ఇవ్వడానికైనా నర్సులు గాని కాంపౌండర్లు గాని లేని పరిస్థితి వచ్చిన పేషెంట్లను ఎవరు చూడడానికి లేనటువంటి పరిస్థితులు ఎందుకు వచ్చాయని ప్రజలు గోడు వెళ్లబుచ్చుకున్నారు ప్రజలకు ఇబ్బంది కలగకుండా సమయానికి డ్యూటీకి వచ్చి మాకు సహకరించాలని ప్రజలు కోరుతున్నారు.




## ఆటో యూనియన్ నూతన అధ్యక్షుడు నాగులు మీరా



**వైరా/ఏప్రిల్29(జర్నలిస్ట్ వార్త):** వైరా డివిజన్ ఆటో వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నికలు నిర్వహణ కమిటీ అయిన బుగ్గవరపు నాగేశ్వరరావు పాలెం వెంకటకృష్ణారావు ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల్లో షేక్ నాగుల మీర రాజశేఖర్ పై 19 ఓట్ల మెజార్టీతో గెలుపొంది నాగుల మీరా మీద నాలుగవసారి ఆటో యూనియన్ అధ్యక్షుడిగా ఎన్నికవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు కమిటీ సభ్యులు షేక్అప్షన్, సిహెచ్ కృష్ణయ్య , లక్ష్మణరావు, డి రవి, పి రాము, ఎస్కే అన్వర్, ఎస్కే సొందు, వాయిదా భాష, సాయి, షేక్ షరీఫ్, షేక్ నాగుల మీరా,బి రాము తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లకు బైక్ ఇస్తే పేరెంట్స్ మీద కేసులు.

### -సీపీ సునీల్ దత్



**సత్తుపల్లి/ఏప్రిల్29(జర్నలిస్ట్ వార్త):**మైనర్లకు బైక్ ఇస్తే పేరెంట్స్ మీద కేసులు పెట్టడం జరుగుతుందని సీపీ సునీల్ దత్ అన్నారు. మంగళవారం రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా ప్రత్యేక దృష్టి పెట్టిన పోలీసులు స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నట్లు సిపి సునీల్ దత్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఏడు రోజుల్లో దాదాపు 31 మంది పై మైనర్ డ్రైవింగ్, 266 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించిన నేపథ్యంలో పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని మైనర్ బాలురకు బైక్ ఇస్తే పేరెంట్స్ పై కేసులు నమోదవుతాయని తెలిపారు. వాహనదారులందరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని చెప్పారు.

## ఆదివాసి ఎమ్మెల్యేని అవమానించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి.

### -ఆదివాసి వేంసూర్.మండల అధ్యక్షులు. రేగుల. రమేష్



**సత్తుపల్లి/వేంసుర్/ ఏప్రిల్29(జర్నలిస్ట్ వార్త):** ఆదివాసి ఎమ్మెల్యేని అవమానించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని ఆదివాసి వేంసూర్.మండల అధ్యక్షులు. రేగుల. రమేష్ అన్నారు. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. అశ్వరావుపేటఎమ్మెల్యే. జారే ఆదినారాయణ, ను ప్రోటో కాల్ విషయంలో సంబంధిత అధికారులు, ప్రోటోకాల్ పాటించకుండా,ఎమ్మెల్యేకు చెప్పకుండా శంకుస్థాపన కార్యక్రమాన్ని జరిపించటం శోచనీయమని, ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, మండల ఆదివాసి నాయకపోడు సంఘం. అధ్యక్షులు రేగుల రమేష్ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరావు సమక్షంలోనే ఇలా జరగటం దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు. ఆదివాసి ఎమ్మెల్యే అని అధికారులు చిన్నచూపు చూడటం విచారకరమని అన్నారు. సంబంధిత అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్యంలో ఇంతకంటే అవమానకరం ఎమ్మెల్యేకి జరిగి ఉండకపోవచ్చని అని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఇతర మంత్రులకు గాని, ఎమ్మెల్యే కూడా ఇలా జరిగితే ఊరుకునేవారా అని ఆయన ప్రశ్నించారు. భవిష్యత్తులో ఇలాంటి అవమానాలు, జరక్కుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే నని అన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దృష్టికి మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళుతున్నట్లు ఆయ న తెలిపారు.

## దేశానికి రోల్ మోడల్‌గా భూ భారతి

### రాష్ట్రంలో భూ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారం

### భూభారతి అవగాహన సద్సులో మంత్రి పొంగులేటి




వరంగల్,ఏప్రిల్29(జర్నలిస్ట్ వార్త): దేశానికి రోల్ మోడల్‌గా భూ భారతి నిలుస్తుందని రెవెన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో భూ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కార మార్గం చూపాలన్న సంకల్పంతో ప్రభుత్వం భూ భారతి రెవెన్యూ చట్టాన్ని తెచ్చిందని అన్నారు. ఈ చట్టం రైతులకు శ్రీరామరక్ష అని అన్నారు.భూ భారతి 2025 చట్టంపై మంగళవారం వరంగల్ నగరంలోని నాని గార్డెన్స్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సభ ప్రారంభానికి ముందు తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. అనంతరం భూ భారతి చట్టంపై ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. చట్టంలోని అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించి అందులోని అంశాలను జిల్లా కలెక్టర్ వివరించారు.అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ధరణి వల్ల రైతుల వారసత్వంగా వచ్చే భూమిని అనుభవించలేక అనేక సమస్యలు ఏర్పడ్డాయని, వాటి చిక్కుముడి విప్పడానికే భూ భారతి దోహదపడుతుందని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండంచల వ్యవస్థను తీసుకువచ్చినట్లు- తెలిపారు. సభలో రైతులు కొంగరి భాస్కరరావు, విజయ్ కుమార్, గోపాల రాధాకృష్ణ సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుని పరిష్కరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. భూ భారతి చట్టం ప్రజలకు అందినప్పుడు దానికి సార్థకత చేకూరుతుందని, అందుకు అధికారులు నిబద్ధతతో పనిచేయాలన్నారు. రికార్డుల్లో తప్పుల సవరణ, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, భూముల సర్వే, మ్యాప్ తయారీ , పెండింగ్ సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంలో అధికారులు నిజాయితీగా పనిచేయాలని, లేకుంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వరంగల్ నగర పరిధిలోని 32వ డివిజన్ బిఆర్‌నగర్‌లో మంగళవారం సన్నబియ్యం లబ్ధిదారుడు సింగబోయిన అనిల్ కుమార్ ఎల్లమ్మ ఇంట్లో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, ఎంఎల్ఎ నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, బల్దియా కమిషనర్ అశ్విని థానాజీ వాకడే భోజనం చేశారు. లబ్ధిదారులు అందించిన ఆతిథ్యానికి ముగ్ధులైన మంత్రులు అన్నదాత సుఖీభవ అంటూ కుటుంబ సభ్యులను శాలువతో సత్కరించి, నజరానా అందజేశారు.

## భూ భారతి చట్టం రైతుల భూములకు రక్షణ కవచం లాంటిది.

### -సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్






**కల్లూరు/సత్తుపల్లి/ఏప్రిల్29(జర్నలిస్ట్ వార్త):**భూ భారతి చట్టం రైతుల భూములకు రక్షణ కవచం లాంటిదని సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు.మంగళవారం కల్లూరు మేజర్ గ్రామంలోని డీఎన్ఆర్ ఫంక్షన్ హల్ లో భూభారతిపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు ఎమ్మెల్యే మట్టా రాగమయి ముఖ్య అతిథి గా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని,ఈ చట్టంతో సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించుకోవచ్చన్నారు,పెండింగ్‌లో ఉన్న సాదా బైనామాలు సైతం భూభారతిలో పరిష్కారం చేసుకోవచ్చన్నారు.జూన్ నెల నుంచి తహసీల్దార్లు మండలంలోని ప్రతీ గ్రామంలో భూభారతి సదస్సులు నిర్వహించి రైతులకు భూసమస్యలపై అవగాహన కల్పించి వచ్చిన దరఖాస్తులను పరిష్కరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు,రైతులు తమ భూములను ఆన్ లైన్లో చూసుకునే అవకాశం ఉంటుందన్నారు.గతంలో ఏవైనా భూ సమస్యలు వస్తే కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని భూ భారతితో 90శాతం తహసీల్దార్ వద్దే పరిష్కారం అవుతాయని తెలిపారు..లేదంటే ఆర్డీవో,కలెక్టర్లకు అప్పీల్ చేసుకోవచ్చన్నారు,భూసమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టం పై అవగాహనను ఏర్పరచుకోవాలని, దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. రైతులందరు భూభారతి చట్టంపై అవగాహన పెంచుకోవాలని అప్పుడే భూసమస్యలకు పరి ష్కారం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయుకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్,కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి,కల్లూరు కెన్ డెవలప్మెంట్ చైర్మన్ కాస్త్రాల నరేంద్ర, కల్లూరు మండలం సీనియర్ కాంగ్రెస్ నాయుకులు పసుమర్తి చంద్రరావు,కల్లూరు ఆర్డీవో,కల్లూరు ఎంఆర్ ఓ, ఎంపీడీవో,కల్లూరు మండలం కాంగ్రెస్ పార్టీ నాయుకులు,గ్రామ నాయుకులు, కార్యకర్తలు,రైతులు, రెవున్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం సమ ప్రాధాన్యతగా ప్రజా ప్రభుత్వం పాలన

### -జూన్ 2న యువతకు రాజీవ్ యువ వికాసం పథకం అమలు

### -నేలకొండపల్లి మండలంలో పర్యటించి రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం/ఏప్రిల్29(జర్నలిస్ట్ వార్త):**
అభివృద్ధి, సంక్షేమం సమ ప్రాధాన్యతగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మంగళవారం మంత్రివర్యులు నేలకొండపల్లి మండలంలో పర్యటించి నాచేపల్లి గ్రామంలో కొత్త కొత్తూరు నుండి వల్లభి వరకు ప్లాన్ నిధులు 40 లక్షలతో చేపట్టిన రోడ్డు మరమ్మత్తు పనులకు, సుర్దేపల్లి గ్రామంలో సుర్దేపల్లి నుండి కిష్టారం హై లెవెల్ బ్రిడ్జి వరకు 35 లక్షలతో చేపట్టిన రోడ్డు మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూలి గత పాలకుల వైఫల్యాల కారణంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేదల అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత నిస్తూ, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని అన్నారు.ఆర్థిక వ్యవస్థను బాగు చేసుకుంటూ, పేదవాడి కష్టాలు తీర్చేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు మన మధ్యలో ఉన్నాయని అన్నారు. రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాలను అమలు చేశామని అన్నారు. రాబోయే రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2న యువతకు రాజీవ్ యువ వికాసం క్రింద స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తామని అన్నారు. వరదల వల్ల ఇబ్బందులు పడకుండా 40 లక్షల రూపాయలతో కొత్త కొత్తూరు నుండి వల్లభి వరకు సిసి రోడ్డు నిర్మించుకుంటున్నా మని, రాబోయే 45 రోజుల గడువు లోగా ఈ పనిని పూర్తి చేసుకుంటామని అన్నారు. వరదలకు దెబ్బతిన్న రోడ్డులో పూర్తి స్థాయిలో పనులు చేశామని, గ్రామాలలో అవసరమైన చోట్ల నూతన రోడ్ల నిర్మాణం పూర్తి చేసామని, పెండింగ్ ఉన్న చిన్న రోడ్డు పనులు కూడా భవిష్యత్తులో పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఈఈ యుగంధర్, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్

### 7వ తేదీ నుండి నిరవధిక సమ్మెకు నిర్ణయం -సమ్మె పోస్టర్ ఆవిష్కరించిన కార్మిక జెఏసి



హైదరాబాద్,ఏప్రిల్29(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగింది. ఉద్యోగుల డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో మే 7వ తేదీ నుండి నిరవధిక సమ్మె చేయాలని ఆర్టీసీ కార్మిక సంఘాలు నిర్ణయించాయి. ఈ సందర్భంగా సమ్మె సంబంధించిన పోస్టర్ ను ఆర్టీసీ కార్మిక జేఏసీ ఆవిష్కరించింది. మే డే స్ఫూర్తితో ఆర్టిసి సమ్మెకు సిద్ధం అయ్యింది. ప్రభుత్వం స్పందించి సమస్యల నివారణకు చర్యలు చేపట్టాలని, మా న్యాయమైన డిమాండ్ ల పై స్పందించాలని జేఏసీ నాయకులూ అన్నారు. ఇక సమ్మెకు ముందు ఆర్టిసి కార్మికులు మే 5 న కార్మిక కవాతు చేపడుతున్నామని, ఆర్టీసీ కళ్యాణ మండపం నుండి బస్సు భవన్ వరకు సమ్మెకు మద్దతుగా ఆర్టీసీ యూనిఫారంలో కవాతు చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఇకపోతే, కొన్ని ఆర్టీసీ కార్మికుల సంఘాలు జేఏసీలోకి వస్తామని, మళ్లీ యాజమాన్యాలకు మద్దతుగా మాతో కలవడం లేదని.. యూనియన్ లకు అతీతంగా అందరూ సమ్మెకు కలిసి రావాలని పిలుపు ఇచ్చారు. ఆర్టీసీ విలీనాన్ని సీఎం చేపట్టాలని, ప్రజాపాలన చేయాలని కోరుతున్నట్లు- వారు పేర్కొన్నారు. ప్రైవేటీకరణ మూలమైన ఎలక్ట్రిక్ బస్సు లను ఆర్టీసీ యాజమాన్యం కొని నడపాలని, 2021 వేతన సవరణ చేపట్టాలని వారు కోరారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఆర్టీసి కార్మికులకు ఉద్యోగులకు జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. 16 వేల మంది రిటైర్ అయిన ఖాళీలను భర్తీ చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేసారు.

# పోస్ట్ ఆఫీసుల్లో మంచి పథకాలు






## ఉపయోగించుకుంటే మంచిదే

**హైదరాబాద్: ఏప్రిల్29(జర్నలిస్ట్ వార్త):**

పోస్టాఫీస్‌లను అంగ్లేయులు ప్రారంభించారు. వాటి వల్ల నేటికి భారతీయులు.. అది కూడా సామాన్యులు మంచి లబ్ది పొందుతున్నారు. ఎందుకంటే.. అందులోని పథకాలు ప్రజాహితం కోసం ఏర్పాటు చేసినవి కావడంతో.. వడ్డి సైతం మంచిగానే వస్తుంది.
పోస్ట్ ఆఫీస్లో ఇన్నీ మంచి పథకాలా..
ఎరుపు రంగు అంటేనే డేంజర్. అలాంటి రంగుతో ఉన్న పోస్టాఫీస్‌లో మాత్రం అన్ని ప్రజల సంక్షేమం కోసం ఉన్న పథకాలే. పీపీఎఫ్, టీడీ, సుకన్య సమృద్ధి, కిసాన్ వికాస్ పత్రాలు వంటి పొదుపు పథకాలు మంచి ఎంపిక. ఇవి కేంద్ర ప్రభుత్వంతో.. అది కూడా కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ స్వీయ పర్యవేక్షణలో ఈ పోస్టాఫీస్‌లు నడుస్తాయి. వీటిలో పలు పథకాల వడ్డీ రేట్లు 7.1 నుంచి 8.2 శాతం వరకు వడ్డీ రేట్లను కలిగి ఉంటాయి. వీటికి పన్ను మినహాయింపు సైతం లభిస్తోంది. స్టాక్ మార్కెట్, మ్యూచువల్ ఫండ్లలో రిస్క్ ఉంటుంది. ఈ నేపథ్యంలో ఎవరైనా బ్యాంక్ ఎఫ్‌డీల కంటే.. అధిక రాబడి కావాలనుకొంటే.. పోస్టాఫీస్‌లు చిన్న పొదుపు పథాకాలు మంచి ఎంపిక. ప్రతి మూడు నెలలకు ఒక్కసారి వడ్డీరేట్‌ను

### పథకాలను పరిశీలిస్తే..

**పి పి ఎఫ్ (పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్):**
పి పి ఎఫ్ సురక్షితమైన పెట్టుబడి పథకం. ఈ పథకం ప్రస్తుతం 7.1% వడ్డీ రేటును అందిస్తుంది. ఒక ఏడాదిలో కనీసం కనిష్టంగా రూ.500 నుంచి గరిష్టంగా రూ.1,50,000 డిపాజిట్ చేయవచ్చు. ఇది 15 ఏళ్ల కాలపరిమితి ఉంటుంది. మధ్యలో అవసమైతే కొంత నగదు అదీ కూడా ఏడేళ్ల దాటిన అనంతరం తీసుకొనే అవకాశముంది. అయితే, దీనిని 15 సంవత్సరాల తర్వాత ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి, గరిష్టంగా 50 సంవత్సరాల వరకు పొడిగించవచ్చు. ఈ పీపీఎఫ్ ఖాతాను పోస్టాఫీసు లేదా బ్యాంకులో తెరవవచ్చు. ఇది దీర్ఘకాలిక పెట్టుబడికి అనుకూలంగా ఉంటుంది. ఆదాయపు పన్ను మినహాయింపు కూడా లభిస్తుంది.

### టైం డిపాజిట్

పోస్ట్ ఆఫీస్ టీడీ (టైమ్ డిపాజిట్): పోస్ట్ ఆఫీస్ టీడీ పథకం. ఇది బ్యాంక్ ఎఫ్‌డీ లాంటిది. ఇది ప్రభుత్వ పరిధిలోనిది. టీడీ ఖాతాలను 1, 2, 3 మరియు 5 సంవత్సరాల కాలానికి తెరవవచ్చు. వడ్డీ రేటు 6.9% నుండి 7.5% వరకు ఉంటుంది. 5 సంవత్సరాల %ఉణ% 7.5% వడ్డీని అందిస్తుంది. కనీసం రూ. 100లతో ఖాతా తెరవచ్చు. గరిష్ట పరిమితి లేదు. ఈ పథకం స్వల్పకాలిక పెట్టుబడికి మంచిది. 5 సంవత్సరాల %ఉణ% కి పన్ను మినహాయింపు కూడా లభిస్తోంది.

### సుకన్య సమృద్ధి యోజన

సుకన్య సమృద్ధి యోజన:
సుకన్య సమృద్ధి యోజన 10 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న బాలికల కోసం. ఈ పథకం 8.2% వడ్డీ రేటును అందిస్తుంది. ఇది ఇతర పథకాల కంటే ఎక్కువ. ఒక సంవత్సరంలో కనీసం రూ.250 డిపాజిట్ చేసి గరిష్టంగా రూ.1,50,000 డిపాజిట్ చేయవచ్చు. ఈ ప్రాజెక్ట్ 21 సంవత్సరాలకు ముగుస్తోంది. అయితే కుమార్తెకు 18 సంవత్సరాలు నిండి సుకన్య సమృద్ధి యోజన వివాహం జరిగితే.. ఈ ఖాతాను మూసివేయవచ్చు. ఈ పథకం పిల్లల విద్య లేదా వివాహాలకు సహాయపడుతుంది. పన్ను మినహాయింపు కూడా లభిస్తుంది.



### కిసాన్ వికాస్ పత్ర

కిసాన్ వికాస్ పత్ర (KVP): KVP పథకం 7.5% వడ్డీ రేటును అందిస్తుంది. కనీసం 1000 రూపాయలతో ఖాతాను తెరవవచ్చు. గరిష్ట పెట్టుబడికి పరిమితి లేదు. ఈ పథకంలో పెట్టుబడి పెట్టిన డబ్బు 115 నెలల్లో అంటే.. (9 సంవత్సరాల 7 నెలలు) రెట్టింపు అవుతుంది. ఇంకా సోదాహరణగా చెప్పాలంటే.. మీరు రూ.1 లక్ష పెట్టుబడి పెడితే, 9.7 సంవత్సరాలలో మీకు రూ.2 లక్షలు వస్తాయి. ఈ పథకం మధ్యస్థ-కాలిక పెట్టుబడికి సురక్షితమైనది. ఎందుకు ఎంచుకోవాలంటే.. చిన్న పొదుపు పథకాలు పూర్తిగా సురక్షితమైనవి. ఇవి కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తోంది. కాబట్టి డబ్బు పోతుందనే భయం లేదు. స్టాక్ మార్కెట్ లాగా రిస్క్ ఉండదు. అవి FDల కంటే ఎక్కువ వడ్డీ రేట్లను అందిస్తాయి. ఉదాహరణకు.. సుకన్య సమృద్ధి యోజనలో 8.2% వడ్డీ బ్యాంకు FD కంటే ఎక్కువ. ఈ ప్లాన్లు అందరికీ అందుబాటులో ఉంది. మీరు తక్కువ నగదుతో ప్రారంభించవచ్చు.





**పన్ను ప్రయోజనాలు:**
పి పి ఎఫ్ , సుకన్య సమృద్ధి యోజనలో డిపాజిట్లు ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80C కింద రూ. 1.5 లక్షల వరకు పన్ను మినహాయింపుకు అర్హులు. ఈ మినహాయింపు 5 సంవత్సరాల TDకి అందుబాటులో ఉంటుంది. దీని వల్ల పన్ను ఆదా అవుతుంది. అయితే KVPపై వడ్డీ పన్ను విధించదు.

**చిన్న పొదుపు పథకాలు సురక్షితమైనవి**
మంచి రాబడినిచ్చే పెట్టుబడులు. PPF 7.1%, TD 6.9-7.5%, సుకన్య సమృద్ధి 8.2% మరియు KVP 7.5% వడ్డీ రేటును అందిస్తుంది. ఇవి ప్రభుత్వ మద్దతుతో కూడినవి కాబట్టి ఎటువంటి ప్రమాదం లేదు. పన్ను మినహాయింపు నుండి కూడా ఎక్కువ ప్రయోజనం ఉంటుంది. మీ ఆర్థిక లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రణాళికలను ఎంచుకో వచ్చు.

## భగవద్గీతలోని శ్లోకంతో.. స్మితా సబర్వాల్ మరో సంచలన ట్వీట్



హైదరాబాద్: ఏప్రిల్29(జర్నలిస్ట్ వార్త):
ఇటీవల బదిలీ వేటుకు గురైన ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ మరో సంచలన ట్వీట్ చేశారు. భగవద్గీతలోని "కర్మణ్యే వాధికారస్తే, మా ఫలేషు కదాచన" శ్లోకంతో ప్రారంభించి.. 'పర్యాటకంలో 4 నెలలు పనిచేశా. నా వంతు కృషి చేశాను!. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న 25-30 పర్యాటక విధానాన్ని తీసుకువచ్చాను. ఇది రాష్ట్రానికి మొదటిసారి. నిర్లక్ష్యం చేయబడిన పర్యాటక ప్రాంతాలకు దిశను చూపేందుకు, పెట్టుబడులను ఆకర్షించేందుకు ఒక బలమైన పునాదిని సృష్టిస్తుంది. పర్యాటక శాఖ పని శైలిని పునరుద్ధరించాను. జవాబుదారీతనాన్ని తీసుకొచ్చేందుకు ప్రయత్నించాను. లాజిస్టిక్స్ అండ్ ప్రణాళికకు పునాది వేశాను. ప్రపంచవ్యాప్త కార్యక్రమం కోసం.. ఇది ఖచ్చితంగా మరిన్నింటికి తలుపులు తెరుస్తుంది' అని స్మితా ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. కాగా, ప్రస్తుతం రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న స్మితా సబర్వాల్ పై రాష్ట్ర ప్రభుత్వం బదిలీ వేటు వేసింది. ఆమెను ఫైనాన్స్ కమిషన్ కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇదిలావుంటే.. కంచ గచ్చిబౌలి భూముల వివాదంలో కొందరు ఏఐతో సృష్టించిన ఫేక్ ఫోటోను రీట్వీట్ చేయడంతో పోలీసులు స్మితా సబర్వాల్ కు నోటీసులు జారీ చేశారు. దీనిపై ఆమె స్పందిస్తూ.. తన లాగే 2 వేల మంది రీట్వీట్ చేశారని.. వారందరికీ కూడా ఇదే విధంగా ట్రీట్ చేస్తారా? అంటూ స్మితా ట్వీట్ చేసిన సంగతి తెలిసిందే.

## సంధ్య థియేటర్ తొక్కిసలాటలో గాయపడిన శ్రీతేజ్ డిశ్చార్జ్



హైదరాబాద్: ఏప్రిల్29(జర్నలిస్ట్ వార్త):
సిటీలోని ఆర్టీసీ క్రాస్ రోడ్డులో ఉన్న సంధ్య థియేటర్ తొక్కిసలాటలో గాయపడిన శ్రీతేజ్ కోలుకున్నాడు. దీంతో ఈరోజు అతన్ని డాక్టర్లు డిశ్చార్జ్ చేశారు. గతేడాది డిసెంబర్ 4వ తేదీన హీరో అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 మూవీ బెనిఫిట్ షో సందర్భంగా తొక్కిసలాట జరిగిన సంగతి తెలిసిందే. సినిమా చూసేందుకు తన తల్లిదండ్రులతో కలిసి శ్రీతేజ్ సంధ్య థియటర్ కు వచ్చాడు. ఈ ఘటనలో శ్రీతేజ్ తీవ్రంగా గాయపడగా.. అతని తల్లి రేవంత్ మృతి చెందింది. దీంతో పోలీసులు సంధ్య థియేటర్ ఓనర్ పై, హీరో అల్లుఅర్జున్ పై కేసు నమోదు చేశారు. బన్నీని అరెస్టు చేసి జైలుకు కూడా పంపించారు. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. బన్నీ ఇంటిపై కూడా కొందరు దాడికి పాల్పడ్డారు. మరోవైపు, చావు బతుకుల మధ్య ఉన్న శ్రీతేజ్ కిమ్స్ ఆస్పత్రిలో చేర్పించి వైద్యం అందించారు. అల్లుఅరక్జున్, డైరెక్టర్ సుకుమార్, పుష్ప టీమ్ ఆస్పత్రికి వెళ్లి..శ్రీతేజ్ వైద్యం ఖర్చులతోపాటు రూ. 2 కోట్లు ఆర్థిక సాయం చేశారు. అప్పటి నుంచి ఆస్పత్రిలోనే చికిత్స పొందుతున్న శ్రీతేజ్ ఇవాళ డిశ్చార్జ్ అయ్యాడు.

## తెలంగాణకు ఎప్పటికి కాంగ్రెస్ పార్టీనే విలన్

**ఎంత ధాన్యం కొన్నారో లెక్కలు చెప్పండి**

**బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి విమర్శలు**

సూర్యాపేట,ఏప్రిల్29(జర్నలిస్ట్ వార్త):: తెలంగాణకు ఎప్పటికి కాంగ్రెస్ పార్టీనే విలన్ అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేరు విలన్ గానే తెలంగాణ చరిత్రలో నిలిచిపోతుంది.. 16 నెలల్లో సమైక్య రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు వచ్చాయని ఆరోపించారు. ఒక్క ఏడాదిలోనే గురుకుల పాఠశాలల్లో 90 మంది విద్యార్థులు చనిపోయారు అని చెప్పుకొచ్చారు. ఇక, ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉత్తర కుమార ప్రగల్భాలు ఆపాలని సూచించారు. ఈ రోజు వరకు ఎంత ధాన్యం కొన్నారో ఉత్తమ్ కుమార్ లెక్క చెప్పాలి అని డిమాండ్ చేశారు. ఎన్ని వడ్లు కొన్నారు?.. ఎంత బోనస్ ఇచ్చారో చెప్పాలన్నారు. చెప్పకపోతే మీరు రండలు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ మీద ఎందుకు ఏడుస్తున్నారు.. కేసీఆర్ మీకు సంవత్సరం పైనే సమయం ఇచ్చారని జగదీష్ రెడ్డి తెలిపారు. ఎల్కతుర్తిలో జరిగిన బీఆర్ఎస్ బహిరంగ సభపై ప్రజల్లో చర్చ జరుగుతోంది అని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి తెలిపారు. ఇక, సభకు వచ్చిన తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు.. బహిరంగ సభలో రేవంత్ రెడ్డి పేరు కేసీఆర్ చెప్పలేదని సీఎం బాధపడుతున్నారనిఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ ని కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు గుర్తు పెట్టుకోవడం లేదని సెటైర్లు.. ఇక, తెలంగాణను ఆంధ్రాలో కలిపింది కాంగ్రెస్ పార్టీ.. తెలంగాణ పేరు ఎత్తితే వాళ్ళను నక్సలైట్ల పేరుతో కాంగ్రెస్ కాల్చి చంపింది అని గుర్తు చేశారు. చంద్రబాబు చేతిలో నడ్డి విరిగిన కాంగ్రెస్ 2004లో టీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకుంది.. యూపీఏ కామన్ మినిమమ్ ప్రోగ్రామ్ లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును టీఆర్ఎస్ పెట్టించింది.. కేసీఆర్ తిడుతున్న వాళ్ళు నాడు సమైక్యాంధ్ర తొత్తుల కింద ఉన్నారు అని జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్‌డిఎస్ఎ ఇచ్చిన రిపోర్ట్ నిజమని నిరూపించు ఉత్తమ్ కుమార్ రెడ్డి మాజీమంత్రి జగదీష్ రెడ్డి సవాల్ విసిరారు. కాంగ్రెస్ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ తెలంగాణకు వస్తే ఎవరూ



పట్టించుకోలేదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ఏం మాట్లాడుతారోనని మీరు, ప్రజలు ఎదురు చూశారు.. అసెంబ్లీలో పిల్లల్ని ఏం పీకలేకపోతున్నారు.. అవతలి టీమ్ బలహీనంగా ఉందని పిల్లల్ని అసెంబ్లీకి పంపుతున్నారు.. కేసీఆర్ ఏ టైంకి, ఎట్లా రావాలో అసెంబ్లీకి వస్తారు.. ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని జీవో ఇచ్చారు.. 41 వేల కోట్లు రుణమాఫీ అని చెప్పి 21 వేల కోట్లు చేశామని చెప్పారు.. ఇప్పుడు రైతు రుణమాఫీ పూర్తి అయిందని అంటున్నారు.. బీఆర్ఎస్ సభను చూసి లాగులు తడుపుకుంటున్నారని సెటైర్లు వేశారు.

## ఆపరేషన్ కగార్ తక్షణం నిలిపివేయాలి

**- స్పందించిన పంచాయతీరాజ్ మంత్రి సీతక్క**

**వరంగల్/ఏప్రిల్ 29(జర్నలిస్ట్ వార్త):** ఆదివాసీల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఆపరేషన్ కగార్ ను తక్షణం నిలిపివేయాలని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దానసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం ఆపరేషన్ కగార్ పై మంత్రి సీతక్క స్పందించారు. ప్రభుత్వాలు, ప్రభుత్వాల యొక్క పరిపాలన విధానం ప్రజలకు ప్రయోజనకరంగా ఉండేలా శాంతియుత వాతావరణం నెలకొల్పడమే ప్రభుత్వాల లక్ష్యంగా ఉండాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని చత్తీస్గఢ్ సరిహద్దుల్లో శాంతియుత వాతావరణం నెలకొనాలని సూచించారు. మధ్య భారతంలోని ఆదివాసి ప్రాంతాలు రాజ్యాంగం లోని షెడ్యూల్ 5 పరిధిలోకి వస్తాయని పేర్కొన్నారు. ఆ ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసీలకు ప్రత్యేక హక్కులు ఉంటాయని వివరించారు. ఆదివాసీలకు అనుకూలంగా ప్రత్యేక పరిపాలన విధానాలు ఆ ప్రాంతంలో ఉంటాయని చెప్పారు. ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించి, వారి శాంతియుత జీవన విధానానికి ఎలాంటి ఆటంకాలు




తలెత్తకుండా చూడాలని కోరారు. భారతదేశ పరిపాలన విధానం రాజ్యాంగానికి లోబడి వ్యవహరించాలన్నారు. ఆదివాసిల ప్రాంతంలో బల ప్రయోగం ప్రదర్శించకుండా, చర్చల ద్వారా సమస్యకు పరిష్కారం జరిగేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించాలని ఆదివాసి ప్రాంతానికి చెందిన బిడ్డగా వారు కోరుతున్నట్లు తెలిపారు. ఆదివాసీల హక్కులను ఎవరనా కాలరాయాలని చూస్తే, ఆ జాతి బిడ్డగా తాను అండగా నిలుస్తానని శపథం చేస్తున్నారు. ఆపరేషన్ కగార్ కారణంగా ఆదివాసీలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని వారు తెలిపారు. మావోయిస్టుల శాంతి చర్చల ప్రతిపాదనకు కేంద్రం సానుకూలంగా స్పందించాలి, రెండు వైపుల ప్రాణ నష్ట నివారణకు శాంతి చర్చలు మార్గం చూపుతాయని పేర్కొన్నారు.

**మంత్రి సీతక్కతో భేటీ అయిన భారత్ బచావో సంస్థ ప్రతినిధులు**

ఆపరేషన్ కగార్ ను నిలిపివేసేలా తన వంతు ప్రయత్నం చేయాలని ప్రజా భవన్ లో బచావో ప్రతినిధులు గాదె ఇన్నయ్య, డాక్టర్ ఎమ్ ఎఫ్ గోపీనాథ్, జంజర్ల రమేష్ బాబు మంత్రి సీతక్కను విజ్ఞప్తి చేశారు. తెలంగాణ చత్తీస్గడ్ సరిహద్దు కర్రెగుటల్లో నెలకొన్న ఉద్రిక్త వాతావరణాన్ని నిలువరించేలా చొరవ చూపాలని మంత్రిని కోరారు. ఆపరేషన్ కగార్ ను తక్షణం నిలిపివేయకపోతే అధిక సంఖ్యలో ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని, ఆపరేషన్ కగారు నివారణకు కృషి చేయాలని మంత్రి సీతక్కను బచావో ప్రతినిధులు మంత్రికి విజ్ఞప్తి చేశారు.

# దేశమంతా ఏకమవ్వాలి

- మతం పేరుతో చంపేస్తుంటే చూస్తూఊరుకోవాలా ?
- కాశ్మీర్ ఘటన క్షమించరాని నేరం
- ఉగ్రవాదులపై కనికరం చూపాల్సిన అవసరం లేదు
- మధుసూధన్ రావు కుటుంబానికి 50 లక్షల సాయం
- మృతులకు జనసేన పక్షాన సంతాపం
- కఠిన చర్యలే మందు అన్న పవన్ కళ్యాణ్




మంగళగిరి ఏప్రిల్29(జర్నలిస్ట్ వార్త):
కశ్మీర్‌లో రాష్ట్రపతి పాలన ఉన్నంత వరకు ప్రశాంతంగా ఉందని.. అధికారం రాష్ట్రం చేతిలోకి వెళ్లగానే ఊచకోత ఘటన జరిగిందని జనసేనాని, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఇంత దారుణానికి ఒడిగట్టిన ఉగ్రవాదులపై కనికరం చూపాల్సిన అవసరం లేదన్నారు. ఉగ్రవాదాన్ని నిర్మూలించాల్సిందేనని, అందుకు ఎంతటి కఠినమైన చర్యనైనా తీసుకోవాల్సిందేనని కోరారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలన్నారు. దేశమంతా ఏకమవ్వాల్సిన సమయం ఆసన్నమైందని వెల్లడించారు. జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడిలో అమరులకు జనసేన సంతాపం ప్రకటించింది. మంగళగిరిలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప సభలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్,ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మృతులకు సంతాపం తెలియజేస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఉగ్రదాడి మృతులకు డిప్యూటీ- సీఎం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. అమాయకులను అత్యంత దారుణంగా చంపారన్నారు. ఉగ్రదాడి ఘటన దేశం మొత్తాన్ని కుదిపేసిందని.. పహల్గామ్ ప్రకంపనలు దేశమంతా వ్యాపించాయని తెలిపారు. షికారుకు వచ్చినట్లు- వచ్చి పర్యాటకులను వేటాడారని.. ఐడీ కార్డులు అడిగి హిందువా, ముస్లింవా అని అడిగి మరీ అత్యంత క్రూరంగా అమాయకుల ప్రాణాలు తీశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సరిహద్దు భద్రత అత్యంత అవసరమన్నారు. నిరాయుధులతో యుద్ధం చేయకూడదని తెలిపారు. ఎంతో నమ్మకంతోనే కశ్మీర్ పర్యటనకు వెళ్లారన్నారు. లక్షలాదిమంది కశ్మీరీ పండిట్లు వలస వెళ్లిపోయారని తెలిపారు. అప్పటి నుంచి కశ్మీర్ మండుతూనే ఉందన్నారు. కశ్మీర్ భారత్‌లో భాగమే.. ఎప్పటికీ అంతే అని స్పష్టం చేశారు. భారత్‌లో ఉంటూ కొందరు పాకిస్థాన్‌కు మద్దతుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పాకిస్థాన్‌పై ప్రేమ ఉన్నవారు ఆ దేశం వెళ్లిపోవచ్చని అన్నారు. మతం అడిగి చంపేశారని ప్రత్యక్ష సాక్షులు చెబుతుంటే నమ్మరెందుకని ప్రశ్నించారు. అతిమంచితనం కూడా మంచిది కాదని అభిప్రాయపడ్డారు. కాల్చుకుంటూ పోతే చూస్తూ ఊరుకోవాలా.. అతి సహనం కూడా ప్రమాదకరమన్నారు. పాకిస్థాన్‌ను మూడు సార్లు ఓడించామని గుర్తుచేశారు. జనసేన ఉన్నది తెలుగు రాష్ట్రాల్లోనే.. కానీ మాది జాతీయ విధానమని చెప్పుకొచ్చారు. ఉగ్రవాదులను ఎదుర్కోవాలంటే ధైర్యంతో కూడుకున్న పని అని అన్నారు. హిందువులకు ఉన్నది ఒక్కటే దేశమని.. ఇక్కడ కూడా హిందువులనే టార్గెట్ చేస్తే ఎక్కడికి పోవాలని అన్నారు. హత్య చేసి మోదీకి చెప్పుకోండి అన్నారని.. పర్యాటకులు చెబుతున్నారని తెలిపారు.

ఉగ్రదాడిలో చనిపోయిన మధుసూదన్ కుటుంబానికి పరిహారం ప్రకటించారు పవన్. జనసేన పక్షాన మదుసూదన్ కుటుంబానికి యాభై లక్షలను ప్రకటించారు. అతని కుటుంబానికి జనసేన పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. 'మనం ఏదొక రూపంలో ప్రాణాలు కోల్పోతాం. అది దేశంకోసం అయితే... మన మరణానికి ఒక అర్థం ఉంటుంది. మదుసూదన్ కుటుంబం ఆ పరిస్థితి నుంచి బయటకు రావడం చాలా కష్టం. ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన వారందరికి జనసేన పక్షాన నివాళి అర్పిస్తున్నాం' అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# ఆర్థిక ప్రగతికి మద్దతివ్వండి

## బ్యాంకర్లకు సీఎం పిలుపు

అమరావతి,ఏప్రిల్29(జర్నలిస్ట్ వార్త):
రాష్ట్ర ఆర్థిక ప్రగతికి బ్యాంకులు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. రాష్ట్రానికి భారీగా ప్రాజెక్టులు వస్తున్నాయని, స్వర్ణాంధ్ర-2047 విజన్‌కు అనుగుణంగా పని చేస్తూనే.. 2029కల్లా పూర్తి చేయాల్సిన ప్రాజెక్టులు, లక్ష్యాలపై ప్రధానంగా దృష్టి పెట్టామని, వీటన్నింటికీ బ్యాంకులు సహకారం అందించాలన్నారు. మంగళవారం అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 231వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బీసీ) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ. 6,60,000 కోట్లతో రూపొందించిన వార్షిక రుణ ప్రణాళికను సీఎం ఆవిష్కరించారు. అలాగే 2024-25లో సాధించిన ఫలితాలపై బ్యాంకింగ్ అధికారులతో చర్చించిన సీఎం.. వంద శాతం లక్ష్యాలను అధిగమించి, దక్షిణ భారతదేశంలోనే మేటిగా ఉన్నందుకు వారిని అభినందించారు. అలాగే 2025-26 లక్ష్యాలను సీఎం చంద్రబాబు నిర్దేశించారు. ఏరంగం పురోగతి సాధించాలన్నా బ్యాంకుల మద్దతు తప్పనిసరి అని చెప్పారు. వివిధ రంగాల్లో వచ్చే ప్రాజెక్టులకు బ్యాంకులు అవసరమైన ఆర్థిక మద్దతు ఇవ్వాలని చెప్పారు.%ఆర్థికాభివృద్ధిలో విశాఖ అనూహ్య పురోగతి సాధిస్తోందని, పారిశ్రామికంగానూ అభివృద్ధి చెందుతోందని అన్నారు. భవిష్యత్ అవసరాలకు అమరావతిని వేదికగా చేస్తున్నామని, అటు రాయలసీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులకు కేంద్రంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. పెట్రో కారిడార్‌పై బ్యాంకర్లు దృష్టి పెట్టాలన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలను సైతం బలోపేతం చేసేలా వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. మధ్యవర్తుల ప్రమేయంతో మత్స్యకారులు నష్టపోతున్నందున వారికి నేరుగా రుణాలు ఇవ్వాలని కోరారు. సముద్ర ఆర్థిక వ్యవస్థలో ఎన్నో అవకాశాలున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుంటే అద్భుతాలు సాధించవచ్చునని చెప్పారు. దీనికి బ్యాంకర్ల మద్దతు చాలా అవసరం అన్నారు. డ్వాక్రా మహిళలు, కౌలు రైతులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఎదుగుదలకు ప్రత్యేకంగా ఏం చేయగలం అనేది బ్యాంకర్లు ఆలోచించాలని చెప్పారు. 2025-26లో నిర్దేశించుకున్న రుణ ప్రణాళిక లక్ష్యాలను అధిగమించేందుకు కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడల్లా తరచూ ఎస్ఎల్‌బీసీ సమావేశాలు నిర్వహించడానికి ప్రధాన కారణం.. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు బ్యాంకుల మద్దతు కూడగట్టేందుకేనని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో సేవలు, పరిశ్రమల రంగాలకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చామని, కానీ రాష్ట్ర విభజన తర్వాత ప్రాధాన్యతలు మారాయని తెలిపారు. ఏపీవ్యవసాయరంగ ఆధారితరాష్ట్రం కావడం, దీనిపై ఎక్కువ మంది ఆధారపడి జీవిస్తుండటంతో వ్యవసాయ రంగానికి అండగా నిలిచామని చంద్రబాబు చెప్పారు.ఇంటికో ఎంటర్‌ప్రెన్యూర్‌ను తీసుకురావాలన్న సీఎం చంద్రబాబు ఆశయం మేరకు వార్షిక రుణ ప్రణాళికలు అమలు చేస్తున్నామని సమావేశంలో బ్యాంకర్లు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కచ్చితంగా లక్ష్యాన్ని అధిగమిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, స్వయం సహాయక బృందాలకు రుణాలు విరివిగా అందిస్తామని, విద్యా, గృహనిర్మాణాల విషయంలో ప్రత్యేక దృష్టి సారించామని వెల్లడించారు. ఈ సమావేశంలో మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, కొండపల్లి శ్రీనివాస్, సీఎస్ విజయానంద్, ఎస్ఎల్‌బీసీ ప్రెసిడెంట్ మణిమేఖలై, పలువురు బ్యాంకర్లు, ఆర్బీఐ అధికారులు పాల్గొన్నారు.

# 25 ఎంపీ స్థానాలకు పరిశీలకులను నియమించిన జగన్

**పార్టీ పునర్ నిర్మాణంపై జగన్ ఫోకస్**

**ఇప్పటికే పలు మార్పులు, చేర్పులు**

**తాజాగా పార్లమెంటు పరిశీలకుల జాబితా విడుదల చేసిన వైసీపీ**

అమరావతి,ఏప్రిల్29(జర్నలిస్ట్ వార్త):
వైసీపీ అధినేత జగన్ పార్టీ పునర్ నిర్మాణంపై తీవ్రస్థాయిలో దృష్టి సారించారు. గత కొన్ని రోజులుగా పార్టీలో సంస్థాగతంగా మార్పులు, చేర్పులు, కొత్త నియామకాలు చేపడుతున్నారు. తాజాగా, ఏపీలోని 25 పార్లమెంటు నియోజకవర్గాలకు పరిశీలకులను నియమించారు. ఈ మేరకు వైసీపీ కేంద్ర కార్యాలయం నుంచి ప్రకటన వెలువడింది.

**కొత్తగా నియమితులైన పరిశీలకులు వీరే...**

1. శ్రీకాకుళం- కుంభా రవిబాబు
2. విజయనగరం- కిల్లి సత్యనారాయణ
3. అరకు- బొడ్డేటి ప్రసాద్
4. అనకాపల్లి- శోభా హైమావతి
5. విశాఖపట్నం- కదిరి బాబూరావు
6. కాకినాడ- సూర్యనారాయణరాజు
7. అమలాపురం- జక్కంపూడి విజయలక్ష్మి
8. రాజమండ్రి- తిప్పల గురుమూర్తి రెడ్డి
9. నరసాపురం- ముదునూరి మురళీ కృష్ణంరాజు
10. ఏలూరు- వంకా రవీంద్రనాథ్
11. మచిలీపట్నం- జెట్టి గురునాథం
12. విజయవాడ- మోదుగుల వేణుగోపాల్ రెడ్డి
13. గుంటూరు- పోతిన మహేశ్
14. నరసరావుపేట- డాక్టర్ పూనూరు గౌతంరెడ్డి
15. బాపట్ల- తూమాటి మాధవరావు
16. ఒంగోలు- బత్తుల బ్రహ్మానందరెడ్డి
17. నెల్లూరు- జంకె వెంకటరెడ్డి
18. తిరుపతి- మేడా రఘునాథరెడ్డి
19. చిత్తూరు- చవ్వా రాజశేఖర రెడ్డి
20. రాజంపేట- కొత్తమద్దిసురేశ్ బాబు
21. కడప- కొండూరు అజయ్ రెడ్డి
22. అనంతపురం- బోరెడ్డి నరేశ్ కుమార్ రెడ్డి
23. హిందూపురం- ఆర్.రమేశ్ రెడ్డి
24. నంద్యాల- కల్పలతా రెడ్డి
25. కర్నూలు- గంగుల ప్రభాకర్ రెడ్డి

# ప్రజా వ్యతిరేక అంశాలపై గట్టిగా పోరాడాలి

## వైసీపీ జిల్లా అధ్యక్షులతో వైఎస్ జగన్ సమావేశం

అమరావతి,ఏప్రిల్29(జర్నలిస్ట్ వార్త):
వైసీపీ అధినేత జగన్ పార్టీ పునర్నిర్మాణంపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా పార్టీ జిల్లా అధ్యక్షులతో ఆయన కీలక సమావేశం నిర్వహించారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రతిపక్షంగా సమర్థవంతంగా పని చేయాల్సిన తీరుపై ఆయన నేతలకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ, ప్రతిపక్షంలో ఉన్నప్పుడే నాయకుల్లో ఉండే నిజమైన నాయకత్వ ప్రతిభ బయటపడుతుందని అన్నారు. "భారీ లక్ష్యం ఉన్నప్పుడే బ్యాట్స్‌మన్ ప్రతిభ ఏంటో తెలుస్తుంది. అప్పుడే అతడు ప్రజలకు ఇష్టమైన ఆటగాడు అవుతాడు. రాజకీయాల్లో కూడా ఇది అంతే. ప్రతిపక్షంలో మనం చేసే పనుల ద్వారానే మనల్ని మనం నిరూపించుకుంటాం. ప్రజల్లో, పార్టీలో గౌరవం, ఇమేజ్ పెరుగుతాయి. మన పనితీరుతోనే మన్ననలు పొందగలుగుతాం. అందరూ ధోనీలా తయారు కావాలి" అని చెప్పారు.జిల్లాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తక్షణం స్పందించి, బాధితులకు అండగా నిలవాలని జిల్లా అధ్యక్షులకు జగన్ పిలుపునిచ్చారు. ప్రజా వ్యతిరేక అంశాలపై గట్టిగా పోరాడాలని, పార్టీ కార్యక్రమాలను చురుగ్గా నిర్వహించాలని స్పష్టం చేశారు. "మనం రాజకీయ నాయకులం. మన జీవితాలను రాజకీయాలకే అంకితం చేశామన్న విషయాన్ని మర్చిపోవద్దు. ఎట్టి పరిస్థితుల్లోనూ వెనకడుగు వేయకూడదు. ప్రతిపక్షంగా మనకు లభించిన అవకాశాలను వృథా చేసుకోకూడదు" అని సూచించారు.జిల్లా స్థాయిలో ప్రజా సంబంధిత అంశాలను సమర్థవంతంగా వెలుగులోకి తీసుకొస్తేనే ప్రజలకు మరింత చేరువ కాగలమని జగన్ అన్నారు. తిరిగి అధికారంలోకి వస్తేనే ప్రజలకు మరింత మంచి చేయగలమని, ఆ తపనతోనే రాజకీయాలు చేస్తున్నామని తెలిపారు.

# అమరావతిలో ప్రధాని పర్యటన

## ఏర్పాట్లపై పోలీసులతో హోంమంత్రి ఆరా



అమరావతి,ఏప్రిల్29(జర్నలిస్ట్ వార్త): అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభానికి మే 2న ప్రధాని నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్‌కు రానున్నారు. ప్రధాని రాక సందర్భంగా ఏపీ ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు- చేస్తోంది. ప్రధాని సభ జరిగే ప్రాంతాన్ని ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు పరిశీలించగా.. తాజాగా హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత పరిశీలించారు. పోలీసు ఉన్నతాధికారుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రధాని పర్యటన దృష్ట్యా కట్టు-దిట్టమైన భద్రత ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రధాని రాక సందర్భంగా 6 వేల మందితో భద్రత ఏర్పాటు- చేసినట్లు మంత్రి అనిత చెప్పారు. గత ప్రభుత్వంలో ప్రజా వేదిక కూల్చివేత నుంచి విధ్వంస పాలన చేశారు. కానీ సీఎం చంద్రబాబు అభివృద్ధిపై దృష్టి పెట్టారు. అమరావతి కోసం రైతులు ఎన్నో త్యాగాలు చేశారు. అమరావతి కోసం గతంలో బస్ యాత్ర చేస్తే రాళ్ళ దాడి చేశారు. అమరావతిని మళ్లీ ప్రారంభించడం వెనక ఎంతో ఆవేదన శ్రమ ఉన్నాయి. రైతుల న్యాయ పోరాటం సహా చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ గార్ల కృషి వల్ల అమరావతి పనులు రీ లాంచ్ అవుతున్నాయి. ఏపీలో ఒక పండగ వాతావరణంలో రాజధాని రీ లాంచ్ కార్యక్రమం జరుగుతోంది' అని హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు.

-----

# కృష్ణారెడ్డి పట్టుదలకు హ్యాట్సాఫ్

## చంద్రబాబు ప్రశంసలు

అమరావతిఏప్రిల్29(జర్నలిస్ట్ వార్త):
కానిస్టేబుల్ ఉదయ కృష్ణారెడ్డి సివిల్ సర్వీసెస్ పరీక్షలో ఆల్ ఇండియా 350 ర్యాంక్ సాధించిన సంగతి తెలిసిందే. ఆయన ఐపీఎస్‌గా ఎంపికయ్యారు. ఉదయ కృష్ణారెడ్డి సక్సెస్ స్టోరీపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. ఈ మేరకు తన ట్విటర్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు.



ఉదయ కృష్ణారెడ్డిపై ప్రశంసల జల్లు కురిపించారు. ' కానిస్టేబుల్ నుంచి ఐపీఎస్‌గా ఎదిగిన ఉదయ కృష్ణారెడ్డి ప్రయాణం.. ధైర్యం, నిరంతర కృషి ఉంటే ఏదైనా సాధించవచ్చని నిరూపిస్తోంది. సాధించాలనే పట్టు-దల ప్రతీ అడ్డంకిని బద్దలు కొడుతుంది. కొత్త చరిత్రను రాస్తుంది. భవిష్యత్తు పట్టు- వదలకుండా పని చేసే వారిదే ' అని పేర్కొన్నారు.

----

# నేడు అక్షయతృతీయ పుణ్యతిథి

## శుభకార్యాలకు మంచిదని పండితుల ఉవాచ



తిరుమల,,ఏప్రిల్29(జర్నలిస్ట్ వార్త):
అక్షయమంటే క్షయం కానిది. ఈ రోజు అంటే బుధవారం అక్షయ తృతీయ హిందువులకు చాలా ప్రత్యేకమైన, పవిత్రమైన రోజు. ఈ పండుగను ప్రతి సంవత్సరం వైశాఖ మాసంలో శుక్ల పక్షం మూడో రోజు వస్తుంది. ఈ ఏడాది ఏప్రిల్ 30న వచ్చింది.అక్షయ తృతీయ రోజున వివాహం, గృహప్రవేశం, కొత్త వ్యాపారం లాంటి శుభ కార్యక్రమాలు ప్రారంభించడానికి, దానధర్మాలు చేయడానికి ఉత్తమమైనదిగా పరిగణిస్తాయ. అక్షతయ తృతీయరోజున చేసే అన్ని మంచి పనులు శాశ్వత ప్రభావాన్ని చూపుతాయి. పురాణాల ప్రకారం ఈ రోజునే శ్రీ మహావిష్ణువు లక్ష్మీదేవిని పెళ్లాడాడని ప్రతీతి. పరమశివుడు కుబేరుడిని సంపదలకు సంరక్షకుడిగా నియమించాడు. ఇక, అక్షయ తృతీయ రోజు కేవలం మతపరంగానే ముఖ్యమైనది కాదు. జీవితంలో ఆనందం, శ్రేయస్సు, విజయాన్ని పొందడానికి గొప్ప అవకాశాన్ని కూడా ఇస్తుందని పండితులు చెబుతారు. అయితే, లక్ష్మీదేవి కటాక్షం దక్కాలంటే ఆమెకు ఇష్టమైన మంచి పనులనే చేయాలి. అక్షయ తృతీయ నాడు విష్ణువు, లక్ష్మీ దేవికి ఆచారం ప్రకారం పూజించాలి. అక్షయ తృతీయ రోజున చేసే దానానికి చాలా ప్రాముఖ్యత ఉంది. ఆహారం, బట్టలు, బంగారం, ఆవు, గొడుగు మొదలైన వాటిని దానం చేస్తే చాలా శుభప్రదం అంటారు. చేపట్టిన పనులు విజయవంతమై ఫలవంతమైనదిగా జీవితంలో ఆనందం, శ్రేయస్సు పెరుగుతుందని నమ్ముతారు. అక్షయ తృతీయ రోజున ఏదైనా కొత్త పని చేయడాన్ని శుభప్రదంగా భావిస్తారు. కొత్తగా ఆస్తి లేదా ఇంకేదైనా కొనేందుకు, ఎక్కడైనా పెట్టుబడి పెట్టేందుకు అక్షయ తృతీయ అనుకూలమైన రోజుగా భావిస్తారు.ఈ రోజున బంగారం, వెండి, వాహనం, ఇల్లు లేదా భూమిని కొంటే శుభం కలిగి అదృష్టం నడిచొస్తుందని భావిస్తారు. అందుకే అక్షయ తృతీయ రోజు బంగారం కొనడం ఓ సెటిమెంట్‌గా భావిస్తారు.

# శరవేగంగా రాజధాని పర్యటన ఏర్పాట్లు

## మరోమారు అధికారులతో పరిశీలించిన నారాయణ

అమరావతి,ఏప్రిల్29(జర్నలిస్ట్ వార్త): ప్రధాని మోదీ అమరావతి పర్యటన ఏర్పాట్లు శరవేగంగా పూర్తి కావస్తున్నాయి. చంద్రబాబు, మంత్రులు సమీక్షలు చేస్తూ ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. అలాగేమంత్రుల కమిటీ కూడా ఏర్పాట్లను పర్యవేక్షిస్తోంది. ఈ క్రమంలో దాదాపు 90 శాతం పూర్తయ్యాయని మంత్రి నారాయణ తెలిపారు. మిగిలిన పనులను బుధవారం నాటికి పూర్తిచేస్తామని చెప్పారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లను అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. రూ.43 వేల కోట్ల పనులను ప్రధాని చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగుతుంది. రాజధాని కోసం కేవలం 50 రోజుల్లో ఒక్క సమస్య కూడా లేకుండా రైతులు భూములు ఇచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో రాజధాని కట్టాలని సీఎం దిశానిర్దేశం చేశారు. సింగపూర్ సహకారంతో మాస్టర్ ప్లాన్ రూపొందించాం. 365 కి.మీ ట్రంక్ రోడ్లు, 1500 కి.మీ లే ఔట్ రోడ్లు నిర్మించేలా ప్లాన్ ఉంది. గతంలోనే రూ.41 వేలకోట్లకు పనులు ప్రారంభమయ్యాయి. 2019కు ముందు రూ.5 వేల కోట్ల బిల్లులు కూడా చెల్లించాం. గత ప్రభుత్వం రాజధానిపై మూడు ముక్కలాట ఆడింది. న్యాయపరమైన సమస్యలు లేకుండా ముందుకెళ్లేందుకు ఇంత సమయం పట్టింది. మూడేళ్లలో రాజధాని పనులు పూర్తి చేస్తాం. సోమవారం అమరావతి ప్రాంత రైతులతో సీఎం రెండుగంటలపాటు- మాట్లాడారు. 29 గ్రామాల రైతులను ప్రధాని సభకు రావాలని సీఎం స్వయంగా ఆహ్వానించారు. అమరావతిపై పార్లమెంట్‌లో చట్టం చేయాలని రైతులు కోరారు. ఈ అంశాన్ని పరిశీలించాలని అధికారులకు సీఎం సూచించారని నారాయణ తెలిపారు. అన్నీ సక్రమంగా సాగుతున్నాయి. ఇక రాజధాని నిర్మాణం వేగం పుంజుకుంటుందని మంత్రి అన్నారు.

# ఢిల్లీపై కోల్‌కతా విజయం

## నరైన్ తిప్పేశాడు
## ఆల్‌రౌండ్‌షోతో అదుర్స్
## ఢిల్లీపై కోల్‌కతా విజయం
## రేసులోనే నైట్‌రైడర్స్
## పోరాడిన డుప్లెసి, అక్షర్



న్యూఢిల్లీ: వరుస విజయాలతో జోరు చూపించిన ఢిల్లీ క్యాపిటల్స్ ప్లేఆఫ్స్ ముంగిట తడబడుతోంది. గత నాలుగు మ్యాచ్‌ల్లో మూడింటిని కోల్పోగా.. అటు చావో రేవో తేల్చుకోవాల్సిన స్థితిలో కోల్‌కతా నైట్‌రైడర్స్ అద్భుత ప్రదర్శన కనబర్చింది. డుప్లెసి (62), అక్షర్ (43)ల పోరాటంతో గెలుపు దిశగా సాగుతున్న ఢిల్లీని స్పిన్నర్ సునీల్ నరైన్ (3/29) తన మ్యాజిక్ బంతులతో వెనక్కి లాగాడు. దీంతో 14 పరుగుల తేడాతో నైట్‌రైడర్స్ నెగ్గింది. 9 పాయింట్లతో ప్లేఆఫ్ ఆశలను సజీవంగానే ఉంచుకుంది. ముందుగా కోల్‌కతా 20 ఓవర్లలో 9 వికెట్లకు 204 పరుగులు చేసింది. రఘువంశీ (44), రింకూ సింగ్ (36), నరైన్ (27) రాణించారు. స్టార్క్‌కు 3.. అక్షర్, విప్రజ్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ఛేదనలో ఢిల్లీ 20 ఓవర్లలో 9 వికెట్లకు 190 పరుగులు చేసి ఓడింది. చివర్లో విప్రజ్ నిగమ్ (38) ఆకట్టుకున్నాడు. వరుణ్‌కు 2 వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా నరైన్ నిలిచాడు.

స్పిన్నర్ల హవా: భారీ ఛేదనలో ఢిల్లీకి తొలి ఓవర్‌లోనే ఝలక్ తగిలింది. ఫామ్‌లో ఉన్న అభిషేక్ పోరెల్ (4)ను స్పిన్నర్ అనుకూల్ అవుట్ చేయగా, కాసేపటికే కరుణ్ నాయర్ (15), కేఎల్ రాహుల్ (7) వెనుదిరగడంతో ఢిల్లీ 60 పరుగులకు 3 వికెట్లు కోల్పోయింది. అయితే డుప్లెసి ఒంటరి పోరాటానికి కెప్టెన్ అక్షర్ సహకారం తోడవ్వడంతో రన్‌రేట్ పదికి తగ్గకుండా సాగింది. తొమ్మిదో ఓవర్‌లో డుప్లెసి 4,4,6తో 16 రన్స్ అందించాడు. 13వ ఓవర్‌లో స్కోరు 130కి చేరింది. ఈ దశలో జట్టు గెలుపు ఖాయమనిపించినా నరైన్ గట్టి దెబ్బతీశాడు. 14వ ఓవర్‌లో అతడు అక్షర్‌ను అవుట్ చేయడంతో నాలుగో వికెట్‌కు 76 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. దీనికి తోడు ఆరో బంతికి హిట్టర్ స్టబ్స్ (1)ను బౌల్డ్ చేయడంతో ఢిల్లీ షాక్‌కు గురైంది. ఇక 31 బంతుల్లో ఫిఫ్టీతో జోరు మీదున్న డుప్లెసిని తన తర్వాతి ఓవర్‌లోనే నరైన్ అవుట్ చేయడంతో మ్యాచ్ కోలల్‌తా వైపు తిరిగింది. పైగా 18వ ఓవర్‌లో అశుతోష్ (7), స్టార్క్ (0)లను స్పిన్నర్ వరుణ్ అవుట్ చేయడంతో ఫలితం తేలిపోయింది. చివర్లో విప్రజ్ వేగంగా ఆడడం ఓటమి అంతరాన్ని మాత్రమే తగ్గించగలిగింది.

చివర్లో తడబడ్డారు: టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కోల్‌కతా ఇన్నింగ్స్ టాప్‌గేర్‌లో సాగినా.. చివర్లో అదుపు తప్పింది. ఆఖరి ఐదు ఓవర్లలో 45 పరుగులే చేసి 5 వికెట్లు కోల్పోయిన జట్టు కష్టంగా 200 దాటింది. రఘువంశీ, రింకూ సింగ్ మాత్రం ఎదురుదాడికి ప్రయత్నించి ఐదో వికెట్‌కు 61 పరుగులు జోడించారు. అంతకుముందు ఓపెనర్లు నరైన్, గుర్బాజ్ (26) అదిరే ఆరంభాన్ని అందించారు. తొలి ఓవర్‌లో గుర్బాజ్ రెండు ఫోర్లు సాధించగా.. రెండో ఓవర్‌లో నరైన్ 6,4,6,4తో 25 పరుగులు రాబట్టాడు. ఇక తర్వాతి ఓవర్‌లోనే గుర్బాజ్ 4,4,6తో ధాటిని చూపి ఆరో బంతికి వెనుదిరిగాడు. అయినా తొలి వికెట్‌కు 18 బంతుల్లోనే 48 పరుగులు సమకూరాయి. ఆ వెంటనే కెప్టెన్ రహానె (26) బౌండరీల జోరుతో పవర్‌ప్లేలో జట్టు 79/1 స్కోరుతో పటిష్టంగా కనిపించింది. కానీ ఆ తర్వాత వరుస ఓవర్లలో నరైన్, రహానె వికెట్లు కోల్పోవడంతో స్కోరు 91/4కి చేరింది. కానీ రఘువంశీ రెండు సిక్సర్లతో తొమ్మిదో ఓవర్‌లో స్కోరు వందకి చేరుకుంది. వెంకటేశ్ అయ్యర్ (7) విఫలం కాగా స్పిన్నర్లు కుల్దీప్, అక్షర్ పరుగులను నియంత్రించారు. ఈ దశలో 15వ ఓవర్‌లో రింకూ 4,6,4తో 17 రన్స్ రాబట్టడంతో కాస్త కోలుకుంది. వీరి ధాటికి స్కోరు 220కి చేరుతుందనిపించింది. అయితే ఢిల్లీ బౌలర్లు ఈ ఇద్దరినీ వరుస ఓవర్లలో పెవిలియన్‌కు చేర్చడంతో తడబాటు ఆరంభమైంది. ఆఖరి ఓవర్‌లో తొమ్మిది పరుగులకే కేకేఆర్ మూడు వికెట్లు కోల్పోయింది. తొలి బంతికి రస్సెల్ సిక్సర్‌తో స్కోరు 200 దాటినా.. ఆ తర్వాత స్టార్క్ వరుస బంతుల్లో రెండు వికెట్లు తీయగా రస్సెల్ (17) రనౌటయ్యాడు.



# శ్రీవారి సేవలో టీమిండియా మాజీ క్రికెటర్ శ్రీశాంత్



టీమిండియా మాజీ పేసర్ శ్రీశాంత్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం వీఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొన్నాడు శ్రీశాంత్. ఈ సందర్భంగా ఆలయంలోని వేద పండితులు శ్రీశాంత్ కుటుంబ సభ్యులకు వేదశీర్వచనం అందజేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే పట్టు వస్త్రాలతో శ్రీశాంత్ దంపతులను సత్కరించారు. ఇక దర్శనానంతరం బయటకు వచ్చిన శ్రీశాంత్ తో ఫొటోలు దిగేందుకు భక్తులు పోటీ పడ్డారు. ఇక ఆలయం వెలుపల శ్రీశాంత్ మీడియాతో మాట్లాడుతూ%ౌ% కుటుంబ సభ్యులతో . శ్రీవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నాడు. ఇక ఐపీఎల్-2025పై స్పందిస్తూ చిన్న వయస్సులో వైభవ్ సూర్య వంశి అద్భుతమైన రీతిలో పరుగులు సాధిస్తున్నారని ప్రశంసలు కురిపించాడు. కామెంట్రీ బాక్స్ నుంచి ఆ మ్యాచ్ చూస్తూ ఉండటం చాలా ఆనందాన్ని ఇచ్చిందన్నాడు శ్రీశాంత్.

# భారత్‌దే రెండో వన్డే

## దక్షిణాఫ్రికా ఓటమి -మహిళల ముక్కోణపు సిరీస్



కొలంబో: మహిళల ముక్కోణపు వన్డే సిరీస్‌లో భారత జట్టుకు రెండో విజయం దక్కింది. మంగళవారం దక్షిణాఫ్రికాతో జరిగిన ఈ మ్యాచ్‌లోనూ ఓపెనర్ ప్రతికా రావల్ (78) తన జోరును కొనసాగించడంతో పాటు, మహిళల వన్డే క్రికెట్‌లో అత్యంత వేగంగా 500 రన్స్ (8 ఇన్నింగ్స్) పూర్తి చేసిన బ్యాటర్‌గానూ నిలిచింది. ఇక బౌలింగ్‌లో స్నేహ్ రాణా (5/43) సఫారీల వెన్నువిరవడంతో భారత్ 15 పరుగులతో నెగ్గింది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ 50 ఓవర్లలో 276/6 స్కోరు సాధించింది. హర్మన్ (41), జెమీమా (41), మంధాన (36) రాణించారు. ఛేదనలో దక్షిణాఫ్రికా పోరాడినా చివర్లో తడబడింది. దీంతో 49.2 ఓవర్లలో 261 పరుగులకు ఆలౌటైంది. తజ్మిన్ బ్రిట్స్ (109) శతకం వృథా అయ్యింది. వోల్వార్ట్ (43), డెరెక్సెన్ (30) ఫర్వాలేదనిపించారు.

# పృథ్వీషా ఐకాన్ ప్లేయర్‌గా ఎంపిక



పృథ్వీషా.. ఒకప్పుడు టీమిండియా రైజింగ్ స్టార్‌గా పరిగణించబడ్డాడు. రాబోయే రోజుల్లో పృథ్వీషా భారత జట్టుకు కీలక బ్యాటర్ అవుతాడని.. భారత జట్టుకు కూడా నాయకత్వం వహిస్తాడని భావించారు. కానీ పేలవమైన ఫామ్, ఫిట్‌నెస్ పృథ్వీని వెనక్కి లాగేశాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో పృథ్వీ షాను ఏ ఫ్రాంచైజీ కూడా కొనుగోలు చేయలేదు. కానీ ఇప్పుడు మరో లీగ్ పృథ్వీ షాకు మద్దతు ఇచ్చింది. ఆ లీగ్ అతడిని ఏకంగా ఐకాన్ ప్లేయర్‌గా మార్చింది. ప్రస్తుతం దేశంలో ఐపీఎల్ తరహాలో ప్రతి రాష్ట్రం టీ20 లీగ్‌లను నిర్వహిస్తున్నాయి. ముంబై క్రికెట్ అసోసియేషన్ కూడా ఒక టీ20 లీగ్ ను నిర్వహిస్తోంది. దీన్ని ముంబై టీ20 లీగ్ అని పిలుస్తారు. కానీ పృథ్వీషా తిరిగి రావాలంటే అసాధారణంగా రాణించాల్సి ఉంటుంది. అప్పుడే మళ్లీ టీమిండియాలోకి వచ్చే అవకాశాలు ఉంటాయి. ముంబై టీ20 లీగ్ మే 26 నుంచి జూన్ 8 వరకు వాంఖడే స్టేడియంలో నిర్వహించబడుతుంది.



# సూర్యవంశీకి రూ. 10 లక్షల నగదు బహుమతి

ఐపీఎల్ 2025లో రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడుతున్న యువ బ్యాటింగ్ సంచలనం వైభవ్ సూర్యవంశీ తన అద్భుత ప్రదర్శనతో దేశవ్యాప్తంగా సంచలనం రేపాడు. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఓ రాత్రిలోనే హీరోగా మారిన సూర్యవంశీ, ఐపీఎల్ చరిత్రలో అతి పిన్న వయస్కుడిగా (14 సంవత్సరాలు 32 రోజులు) శతకం సాధించిన ఘనతను సొంతం చేసుకున్నాడు. అంతేకాదు, అతను ఐపీఎల్‌లో రెండవ వేగవంతమైన సెంచరీ సాధించిన ఆటగాడిగా కూడా నిలిచాడు, యూసుఫ్ పఠాన్ రికార్డును అధిగమించి తన ప్రతిభను చాటేశాడు. ఈ అసాధారణ విజయంతో అతను భారత క్రికెట్‌కు ఒక కొత్త ఆశాకిరణంగా మారాడు. 14 ఏళ్ల యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ తన అద్భుతమైన ప్రదర్శనతో ద్రవిడ్ విశ్వాసాన్ని నిలబెట్టాడు. 38 బంతుల్లో 7 ఫోర్లు, 11 సిక్స్‌లతో 101 పరుగులు చేసిన వైభవ్, ఒక్కసారిగా స్టేడియం మొత్తం ఉర్రూతలూగేలా చేశాడు. బౌండరీలు, సిక్సర్లు సముద్రంలా ఎగిసిపడటంతో ప్రేక్షకులు లేచి నిలబడి చప్పట్లు, ఈలులతో స్టేడియాన్ని కంపింపజేశారు. 17 బంతుల్లోనే అరుదైన హాఫ్ సెంచరీని సాధించి, 35 బంతుల్లోనే తన ఐపీఎల్ తొలి శతకం కొట్టి పలు రికార్డులు కూడా నెలకొల్పాడు. వరుసగా 6,4,6,4,4,6లు కొట్టి ఒక ఓవర్‌లోనే 30 పరుగులు రాబట్టిన వైభవ్, చివరకు తన జట్టుకు అద్భుత విజయాన్ని అందించాడు. వైభవ్ సూర్యవంశీ విజయాన్ని గుర్తించిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, అతనికి రూ. 10 లక్షల నగదు బహుమతిని ప్రకటించారు. ఈ సందర్భంగా నితీష్ కుమార్ తన అధికారిక సోషల్ మీడియా ఖాతాలో స్పందిస్తూ, వైభవ్‌ను అభినందించారు. "ఐపీఎల్ చరిత్రలో సెంచరీ చేసిన అతి పిన్న వయస్కుడిగా నిలిచిన బీహార్‌కు చెందిన వైభవ్ సూర్యవంశీకి అభినందనలు. అతని కృషి, ప్రతిభ భారత క్రికెట్‌కు కొత్త కీర్తి తెచ్చిపెడుతాయని ఆశిస్తున్నాను" అని పేర్కొన్నారు. అలాగే, గత సంవత్సరం అతనితో మరియు అతని తండ్రితో కలిసిన సందర్భాన్ని గుర్తుచేసుకున్న ముఖ్యమంత్రి, ఫోన్ ద్వారా కూడా వ్యక్తిగతంగా అభినందించానని తెలిపారు. వైభవ్ సూర్యవంశీ అసాధారణ ఆటతీరు, అతని ప్రామిసింగ్ ఫార్మ్‌తో దేశవ్యాప్తంగా కోటానుకోట్లు మంది అభిమానులను ఆకర్షించాడు. రాజస్థాన్ రాయల్స్ తరపున ఓపెనర్‌గా బరిలోకి దిగిన ఈ చిన్నారి ఆటగాడు, కేవలం తన వయసుతోనే కాదు, తన ఆటతీరు, ధైర్యంతోనూ అందరినీ ఆకట్టుకున్నాడు. అతని ఈ డ్రీమ్ ఇన్నింగ్స్ అనంతరం, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నగదు బహుమతి అతని విజయాన్ని మరింత గౌరవించింది. ఇదిలా ఉండగా, మే 1న జరిగే తదుపరి మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌ను ఎదుర్కొనడానికి రాజస్థాన్ రాయల్స్ సిద్ధమవుతోంది. ఫామ్‌లో ఉన్న వైభవ్ మరోసారి తన అద్భుత బ్యాటింగ్‌తో అభిమానులను మంత్రముగ్ధులను చేయనున్నాడా అనే ఆసక్తి క్రికెట్ ప్రేమికుల్లో నెలకొంది. భవిష్యత్తులో వైభవ్ సూర్యవంశీ భారత జాతీయ జట్టులో స్థానం సంపాదించి దేశానికి గౌరవం తీసుకురావాలని ఎంతోమంది ఆకాంక్షిస్తున్నారు.



# నాకౌట్ ఆశలు ఆవిరి

## ఇండోనేసియా చేతిలో భారత్ ఓటమి
## సుదీర్మన్ కప్ ఫైనల్స్

గ్జియామెన్ (చైనా): సుదీర్మన్ కప్ ఫైనల్స్‌లో నాకౌట్ ఆశలు సజీవంగా ఉండాలంటే కచ్చితంగా గెలవాల్సిన పోరులో భారత బ్యాడ్మింటన్ జట్టు నిరాశపరిచింది. గ్రూప్-డిలో భాగంగా మంగళవారం జరిగిన తమ రెండో పోరులో భారత్ 1-4తో పటిష్ట ఇండోనేసియా చేతిలో ఓటమిపాలైంది. మిక్స్‌డ్ డబుల్స్‌లో ధ్రువ్ కపిల/తనీషా జోడీ మాత్రమే గెలవగా.. సింగిల్స్‌లో స్టార్లు పీవీ సింధు, ప్రణయ్, మహిళల డబుల్స్‌లో ప్రియ/శ్రుతి, పురుషుల డబుల్స్‌లో హరిహరన్/రూబన్ జంటలు ఓటమిపాలయ్యారు. దీంతో క్వార్టర్స్ చేరకుండానే భారత జట్టు టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఆదివారం జరిగిన తమ తొలి పోరులో డెన్మార్క్ చేతిలో భారత్ ఓడిన సంగతి తెలిసిందే. దీంతో గ్రూప్‌లో తమకు ఆఖరిదైన ఇంగ్లండ్‌తో పోరు భారత్‌కు నామమాత్రం కానుంది.

# గ్యాప్ ను పూరించాలని చూస్తోన్న సంయుక్త!



సినీ ఇండస్ట్రీలో ఎవరికి ఎప్పుడు ఎలా ఛాన్సులొచ్చి బిజీ అయిపోతారో తెలియదు. అందుకే అంటారు ఇండస్ట్రీలో ప్రతీ శుక్రవారానికి స్టార్లు మారుతూ ఉంటారని. అలా సడెన్ గా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన భీమ్లా నాయక్ సినిమాతో ఇండస్ట్రీలోకి వచ్చి ఆ సినిమాలో రానాకు జోడీగా నటించి అందరి కళ్లలో పడింది సంయుక్త మీనన్. మొదటి సినిమానే పవన్ సినిమా కావడం, దానికి తోడు ఆ సినిమా హిట్ అవడంతో సంయుక్తకు ఆఫర్లు క్యూ కట్టాయి. రెండో సినిమాగా కళ్యాణ్ రామ్ తో బింబిసార చేసింది. ఆ సినిమా కూడా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఆ తర్వాత మూడో సినిమాగా సార్ సినిమాను ధనుష్ తో కలిసి చేసి మరో సూపర్ డూపర్ హిట్ ను అందుకుంది సంయుక్త. దీంతో కెరీర్ స్టార్టింగ్ లోనే బ్యాక్ టు బ్యాక్ విజయాలతో హ్యాట్రిక్ హిట్స్ అందుకున్న లక్కీ హీరోయిన్ గా సంయుక్త మారిపోయింది. సార్ తర్వాత మెగా మేనల్లుడు సాయి ధరమ్ తేజ్ తో కలిసి విరూపాక్ష సినిమా చేస్తే ఆ సినిమా అందరినీ ఆకట్టుకుంది. విరూపాక్షలో ఏకంగా నెగిటివ్ టచ్ ఉన్న పాత్ర చేసి అందరినీ ఆశ్చర్యపరించింది సంయుక్త. విరూపాక్ష తర్వాత సంయుక్త డిమాండ్, క్రేజ్ మరింత పెరిగాయి. దీంతో అమ్మడికి ఆఫర్లు కూడా బాగానే వచ్చాయి. విరూపాక్ష తర్వాత రెండోసారి కళ్యాణ్ రామ్ తో డెవిల్ సినిమా కోసం జతకడితే ఆ సినిమా పెద్దగా ఆడలేదు. అయితే సంయుక్త నుంచి డెవిల్ తర్వాత మరో సినిమా వచ్చింది లేదు. సంయుక్త చేతిలో పలు ప్రాజెక్టులున్నప్పటికీ గతేడాది మాత్రం తన నుంచి ఒక్క సినిమా కూడా రాలేదు.గతేడాది వచ్చిన గ్యాప్ ను ఫుల్‌ఫిల్ చేయడానికి ఇప్పుడు సంయుక్త చాలా గట్టిగా ట్రై చేస్తోంది. ప్రస్తుతం అమ్మడి చేతిలో ఆరు సినిమాలున్నాయి. ఆ ఆరు ప్రాజెక్టుల్లో మూడు మైథాలాజికల్ సినిమాలే అవడం విశేషం. వాటిలో నిఖిల్ తో చేస్తున్న స్వయంభు, బెల్లంకొండ శ్రీనివాస్ హైంధవ, బాలయ్యతో చేస్తున్న అఖండ2 ఉన్నాయి. ఇవి కాకుండా శర్వానంద్ తో నారీ నారీ నడుమ మురారీతో పాటూ బాలీవుడ్ లో మహారాగ్ని క్వీన్స్ ఆఫ్ క్వీన్స్, మలయాళంలో రామ్ అనే సినిమా కూడా చేస్తోంది సంయుక్త. వాటిలో నారీ నారీ నడుమ మురారి సినిమా ఈ సమ్మర్ లో రిలీజ్ కానుండగా, అఖండ2 సెప్టెంబరులో రిలీజ్ కానుంది. ఎంతలేదన్నా ఈ ఇయర్ సంయుక్త నుంచి మూడు సినిమాలు రావడం పక్కా అని ఆమె లైనప్ చూస్తుంటే అర్థమవుతోంది.

# వివాదంలో విజయ్ దేవరకొండ...

## గిరిజన సంఘాల తీవ్ర ఆగ్రహం!



టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ చేసిన కొన్ని వ్యాఖ్యలు ప్రస్తుతం వివాదాస్పదంగా మారాయి. ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడిన మాటలపై గిరిజన సంఘాలు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. తమను కించపరిచేలా విజయ్ మాట్లాడారని, వెంటనే క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేస్తున్నారు.వివరాల్లోకి వెళితే... ఇటీవల తమిళ నటుడు సూర్య నటించిన ఒక సినిమా ప్రీ రిలీజ్ వేడుకకు విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కశ్మీర్‌లోని పహల్గామ్ ఘటనపై స్పందించారు. ఉగ్రవాదులకు సరైన విద్యను అందించి, వారి ఆలోచనా విధానాన్ని మార్చడమే దీనికి పరిష్కారమని అన్నారు. 500 ఏళ్ల క్రితం గిరిజనులు (ట్రైబల్స్) ఘర్షణ పడినట్లుగా కశ్మీర్‌లో దాడులు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ట్రైబల్స్ అనే పదం వాడటంపై గిరిజన సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి.

500 సంవత్సరాల క్రితం కేవలం గిరిజనులు మాత్రమే ఘర్షణ పడినట్టుగా విజయ్ మాట్లాడటం సరికాదని వారు పేర్కొంటున్నారు. ఉగ్రవాదుల చర్యలను ప్రత్యేకంగా గిరిజనుల నాటి ఘర్షణలతో పోల్చడం తమను కించపరచడమేనని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు గిరిజన సంఘాల ప్రతినిధులు తెలిపారు.

ఈ నేపథ్యంలో, విజయ్ దేవరకొండ తక్షణమే గిరిజన సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేస్తున్నారు. తమ మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడిన విజయ్, తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని కోరుతున్నారు. ఒకవేళ ఆయన క్షమాపణ చెప్పని పక్షంలో, తాము క్షమించేది లేదని గిరిజన సంఘాల నేతలు హెచ్చరిస్తున్నారు. ఈ వివాదంపై విజయ్ దేవరకొండ ఎలా స్పందిస్తారో చూడాల్సి ఉంది.

# వాటర్ ఫాల్‌లో పడి మృతి చెందిన ‘ఫ్యామిలీ మ్యాన్ 3’ నటుడు



త్వరలో రాబోతున్న వెబ్ సిరీస్ ‘ఫ్యామిలీ మ్యాన్ 3’ నటుడు రోహిత్ బాస్ఫోర్ జలపాతంలో పడి మృతి చెందాడు. ఆదివారం గువాహటిలోని గర్భంగా వాటర్ ఫాల్స్ సమీపంలో ఆయన మృతదేహాన్ని గుర్తించారు. ఏప్రిల్ 27న మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ఘటన జరిగినట్టు పోలీసులు తెలిపారు. తన సహచరులు 9 మందితో కలిసి రోహిత్ వాటర్ ఫాల్స్ వద్దకు పిక్‌నిక్‌కు వెళ్లాడని, ఈ క్రమంలో ప్రమాదవశాత్తు అతడు అందులో పడి మరణించాడని పేర్కొన్నారు.

సాయంత్రం 4 గంటల సమయంలో తమకు సమాచారం అందిందని, 4.30 గంటలకు ఘటనా స్థలానికి చేరుకున్నామని రాణి పోలీస్ అవుట్ పోస్టు పోలీసులు తెలిపారు. దాదాపు 6.30 గంటలకు రోహిత్ మృతదేహాన్ని ఎస్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది వెలికి తీశారని చెప్పారు. ఆయన మృతి వెనుక ఎలాంటి అనుమానాలు లేవని స్పష్టం చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి పంపామని, ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోందని వివరించారు. అయితే, రోహిత్ కుటుంబ మాత్రం అతడి మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తోంది. అతడిని మారుమూల ప్రాంతానికి తీసుకెళ్లారని, మధ్యాహ్నం 12 గంటల వరకు అతడి ఫోన్ ఆఫ్‌లో ఉందని తెలిపారు. రోహిత్‌కు ఈత కూడా రాదని వివరించారు.

# సమ్మర్ కి పర్ఫెక్ట్ సినిమా ఇది..!



టాలీవుడ్ హీరోల్లో కంటెంట్ ఉన్న సినిమాలు చేస్తూ ప్రేక్షకుల నుంచి సూపర్ అనిపించుకుంటున్న హీరో శ్రీ విష్ణు. అతను లీడ్ రోల్ లో ఇవానా, కెతిక శర్మ హీరోయిన్స్ గా నటించిన సినిమా #సింగిల్. ఈ సినిమాను కార్తీక్ రాజు డైరెక్ట్ చేయగా గీతా ఆర్ట్స్ 2 బ్యానర్ లో విద్య కొప్పినీడి, భాను ప్రతాప్, రియాజ్ చౌదరి ఈ సినిమా నిర్మించారు. మే 9న రిలీజ్ అవుతున్న ఈ సినిమా ట్రైలర్ ని నేడు రిలీజ్ చేశారు. ఈ ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ కి నిర్మాత అల్లు అరవింద్ అటెండ్ అయ్యారు. #సింగిల్ ట్రైలర్ ఇలా రిలీజ్ అయ్యిందో లేదో అలా ఆడియన్స్ కి నచ్చేసింది. శ్రీవిష్ణు మరోసారి ఫన్ ఫిల్డ్ ఎంటర్టైనర్ ఈసారి ఇద్దరు అమ్మాయిలతో కలిసి చేయబోతున్నాడు. ఈ ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ లో నిర్మాత అల్లు అర్వింద్ మాట్లాడుతూ ఈ సినిమా కథ కార్తీక్ రాజు చెప్పినప్పుడే చాలా నవ్వుకున్నానని అన్నారు. ఇద్దరు గెంతులేసే అబ్బాయిలు.. ఇద్దరు అందమైన అమ్మాయిలు చేసే హంగామా బాగుంటుందని అన్నారు. శ్రీవిష్ణు కామిక్ టైమింగ్ బాగుంటుంది.. అతనితో వెన్నెల కిషోర్ కాంబినేషన్ ఇంకా బాగుంటుందని అన్నారు అల్లు అరవింద్. ఇక ట్రైలర్ లో ఆడవాళ్లను కాక్రోచ్ తో పోల్చిన డైలాగ్ ఉంది. అటామిక్ బాంబ్ పేలినా కాక్రోచ్ కి ఏం కాదు. అంత బలంగా ఆడవాళ్లు ఉంటారని పాజిటివ్ గా వాడిన డైలాగ్ అది. దాన్ని ఎవరు తప్పుగా భావించవద్దు అని అన్నారు అల్లు అరవింద్. ఈ క్రమంలోనే సమ్మర్ కి ఫ్యామిలీతో సినిమా చూద్దమనుకునే వాళ్లు ఉంటారు.. ఈ ఎండలకి ఎయిర్ కండీషన్స్ లో కాసేపు కూర్చుందాం అనుకునే వాళ్లు ఉంటారు. అందుకే ఈ సమ్మర్ కి బాగా సూటయ్యే సినిమా సింగిల్. మే 9న మీరు డెఫినెట్ గా సినిమా చూసి ఎంజాయ్ చేస్తారని అన్నారు అల్లు అరవింద్. గీతా ఆర్ట్స్ నుంచి బన్నీ వాసు బయటకు వెళ్తున్నాడన్న వార్తపై కూడా స్పందించారు అల్లు అరవింద్. బన్నీ వాసు, విద్య ఇద్దరు గీతా ఆర్ట్స్ కి రెండు కళ్ళ లాంటి వారని అన్నారు. అల్లు అరవింద్ చెప్పారని కాదు కానీ సింగిల్ ట్రైలర్ చూస్తే శ్రీవిష్ణు మరో సూపర్ హిట్ కొట్టడం గ్యారెంటీ అనిపించేలా ఉంది. సమ్మర్ కి బెస్ట్ ఎంటర్టైనర్ గా నిలిచేందుకు #సింగిల్ వస్తుంది.

# అభిమానులకు క్షమాపణ చెప్పిన సల్మాన్ ఖాన్



బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్, ఇతర తారలు పాల్గొనాల్సిన ప్రతిష్ఠాత్మక లండన్ ఈవెంట్ ‘బాలీవుడ్ బిగ్ వన్’ వాయిదా పడింది. మే 4, 5 తేదీలలో లండన్‌లో అట్టహాసంగా జరగాల్సిన ఈ కార్యక్రమాన్ని ప్రస్తుతానికి నిలిపివేస్తున్నట్లు నిర్వాహకులు నిర్ణయించారు. ఈ విషయాన్ని సల్మాన్ ఖాన్ స్వయంగా సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.పహల్గామ్ ఘటన నేపథ్యంలో నెలకొన్న పరిస్థితుల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో అందరి క్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, ఈవెంట్‌ను వాయిదా వేయడమే సరైనదని భావించినట్లు సల్మాన్ ఖాన్ తన ప్రకటనలో పేర్కొన్నారు. లండన్‌లోని అభిమానులు ఈ ప్రదర్శన కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని, ఈ వాయిదా నిర్ణయం వారిని నిరాశపరుస్తుందని తనకు తెలుసని ఆయన అన్నారు. ఈ సందర్భంగా అభిమానులందరికీ సల్మాన్ క్షమాపణలు తెలిపారు. ప్రజల భద్రత, శ్రేయస్సు తమకు అత్యంత ముఖ్యమని, అందుకే ఈ కఠిన నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని సల్మాన్ వివరించారు. వీలైనంత త్వరలోనే ఈవెంట్ కొత్త తేదీలను ప్రకటిస్తామని ఆయన హామీ ఇచ్చారు. వాస్తవానికి, ఈ ‘బాలీవుడ్ బిగ్ వన్’ కార్యక్రమంలో సల్మాన్ ఖాన్‌తో పాటు మాధురీ దీక్షిత్, వరుణ్ ధావన్, టైగర్ ష్రాఫ్, కృతి సనన్ వంటి పలువురు ప్రముఖ బాలీవుడ్ తారలు పాల్గొని ప్రదర్శనలు ఇవ్వాల్సి ఉంది.



# ‘శర్వా38’లో కీలక పాత్రలో..



చార్మింగ్ స్టార్ శర్వా తన మేడిన్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ ‘శర్వా 38’ని ప్రారంభించడానికి సిద్ధంగా వున్నారు. ఈ చిత్రానికి విజనరీ డైరెక్టర్ సంపత్ నంది దర్శకత్వం వహిస్తున్నారు. ఈ గ్రిప్పింగ్, హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామాను శ్రీ సత్యసాయి ఆర్ట్ బ్యానర్‌పై కెకె రాధామోహన్ నిర్మిస్తారు. లక్ష్మీ రాధామోహన్ సమర్పిస్తారు. ఈ చిత్రం లో అనుపమ పరమేశ్వరన్ ని హీరోయిన్ గా ప్రకటించిన తర్వాత, మేకర్స్ ఇప్పుడు కీలక పాత్ర కోసం డింపుల్ హయాతిని ఎంపిక చేశా రు. ఇది ప్రాజెక్ట్‌కు మరింత స్టార్ పవర్‌ని జత చేసింది. ఈ పవర్‌ఫుల్ పాత్రకు ప్రాణం పోసేందుకు డింపుల్ పర్ఫెక్ట్ ఛాయిస్. అనుపమ, డింపు ల్ ఇద్దరూ మంచి పాత్రలను పోషిస్తున్నారు. 1960లో ఉత్తర తెలంగా ణ, -మహారాష్ట్ర సరిహద్దులో సెట్ చేయబడిన ఈ సినిమా ప్రేక్షకులను మరపురాని అనుభూతిని అందించబోతోంది. ఈ చిత్రం హై-స్టేక్స్ పీరి యడ్ యాక్షన్ డ్రామాగా ఉండబోతోంది. సినిమా షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది. ఈ చిత్రాన్ని తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు.




# ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ సినిమా విడుదల తేదీ కన్ఫార్మ్

యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా కేజీఎఫ్, సలార్ చిత్రాల డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఒక సినిమా తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. ‘ఎన్టీఆర్31’గా ఈ ప్రాజెక్ట్ రాబోతుంది. ఈ భారీ ప్రాజెక్ట్‌ను టాలీవుడ్ బడా నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. ఈ నెల 22 నుంచి తారక్ కూడా ఈ మూవీ షూటింగ్‌లో జాయిన్ అయినట్లు తెలుస్తోంది. అయితే, తాజాగా ఈ సినిమా గురించి మేకర్స్ బిగ్ అప్‌డేట్ ఇచ్చారు. విడుదల తేదీని ప్రకటించారు.

ఈ సినిమాను వచ్చే ఏడాది జూన్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ వెల్లడించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఆసక్తికర పోస్టర్‌ను పంచుకున్నారు. ఇక, పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రూపొందనున్న ఈ సినిమాకు రవి బస్రూర్ సంగీతం అందించనున్నారు. ఈ సినిమాకు ‘డ్రాగన్’ అనే టైటిల్ ప్రచారంలో ఉంది.